


మరిన్ని కథనాల కోసం యుట్యూబ్‌లో ప్రసారమవుతున్న మా SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. షేర్, సబ్‌స్క్రైబ్, లైక్

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను




సంపుటి 10 | సంచిక : 01 | కర్నూలు | మంగళవారం 28- 10 - 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## పాక్ మాకు మిత్రుడే.. భారత్‌తో బంధం వదులుకోలేం

భారత్, పాకిస్తాన్ విషయంలో అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రుబియో కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో వ్యూహాత్మక సంబంధాల విస్తరిస్తున్న సమయంలో భారత్‌ను దూరం చేసుకోలేమని చెప్పుకొచ్చారు.



వాషింగ్టన్: భారత్, పాకిస్తాన్ విషయంలో అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రుబియో కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో వ్యూహాత్మక సంబంధాల విస్తరిస్తున్న సమయంలో మిగతా 2లో

## ఐర్లాండ్ అధ్యక్ష ఎన్నికల్లో కేథరీన్ కొన్నోలీ ఘనవిజయం

ఐర్లాండ్ రాజకీయాల్లో సంచలన మార్పులు చోటు చేసుకున్నాయి. ఆ దేశ అధ్యక్ష ఎన్నికల్లో కేథరీన్ కొన్నోలీ ఘనవిజయం సాధించారు




డబ్లిన్: ఐర్లాండ్ రాజకీయాల్లో సంచలన మార్పులు చోటు చేసుకున్నాయి. ఆ దేశ అధ్యక్ష ఎన్నికల్లో కేథరీన్ కొన్నోలీ ఘనవిజయం సాధించారు.జరిగిన ఐర్లాండ్ అధ్యక్ష ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి మిగతా 2లో

## పేట్రియాట్‌లు కొంటాం: జెలెన్‌స్కీ

ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తోపాటు పలు ప్రాంతాలు లక్ష్యంగా రష్యా రాత్రి క్షిపణులు, డ్రోన్లతో దాడులు కొనసాగించింది.




కీవ్: ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తోపాటు పలు ప్రాంతాలు లక్ష్యంగా రష్యా రాత్రి క్షిపణులు, డ్రోన్లతో దాడులు కొనసాగించింది. ఈ దాడుల్లో నలుగురు చనిపోగా, 20 మంది వరకు మిగతా 2లో

## రైతు గోడు పట్టని కూటమి ప్రభుత్వం



- రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే కూటమి ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినాలేదని మాజీ మంత్రి, వైయస్ఆర్ సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు.
- ప్రతికూల పరిస్థితుల మధ్య రైతులు వ్యవసాయం చేస్తుంటే వారికి అండగా నిలిచి ఆదుకోవాల్సిన ప్రభుత్వం మరింత నష్టపోయేలా వ్యవహరిస్తోందని విమర్శించారు.
- విత్తనాలు, యూరియా కొరతతో రైతులు మరింతగా నష్టపోతున్నారన్నారు

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే మిగతా 2లో

## ఎమ్మెల్యేలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో
# అందుబాటులో ఉండాలి

తుపాను తీరప్రాంతాల్లో సహాయక చర్యలు వేగవంతం చేయాలి

అధికారులకు, ప్రజాప్రతినిధులకు మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుపాను ముంచుకొస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది.

తుపాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

ముఖ్యంగా తుపాను ప్రభావం అధికంగా ఉండే నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు

ప్రస్తుత సమాచారం ప్రకారం తుపాను కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు.

ప్రభుత్వ శాఖలన్నీ సమష్టిగా పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు.

**మొంథా' తుపానుపై అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం**

**కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది**

**క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు అండగా నిలవాలి**

**సహాయ శిబిరాలు, అత్యవసర సేవలు సిద్ధం చేయాలి**

**తుపాను బాధితులకు 24 గంటలూ సాయం అందిస్తాం**

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుపాను ముంచుకొస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా తుపాను ప్రభావం మిగతా 2లో




## కర్నూలు బస్సు దుర్ఘటనపై
# వైసీపీ దుష్ప్రచారం



- శవ రాజకీయాలు చేయడమే వైసీపీ లక్ష్యంగా పెట్టుకుందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- కర్నూలు బస్సు దుర్ఘటనపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు.
- ఈ ఘటనలో వైసీపీ, బ్లూ మీడియా అనేక తప్పుడు కథనాలు సృష్టిస్తోందని ఫైర్ అయ్యారు

శవ రాజకీయాలు చేయడమే వైసీపీ లక్ష్యంగా పెట్టుకుందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూలు బస్సు దుర్ఘటనపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. ఈ ఘటనలో వైసీపీ, బ్లూ మీడియా అనేక తప్పుడు కథనాలు సృష్టిస్తోందని ఫైర్ అయ్యారు. మిగతా 2లో

## తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఇరిగేషన్ శాఖ
# పూర్తి అప్రమత్తంగా ఉండాలి

**ఓల్డ్ బుడమేరు మొత్తం ప్రవాహానికి అడ్డంకులు తొలగించాలి**

మొంథా తుపాను నేపథ్యంలో ఇరిగేషన్, శాఖ ఉన్నతాధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఏపీ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారాద సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమీక్షకి కడా స్పెషల్ కమిషనర్ ప్రశాంతి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహ మూర్తి, సఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఇతర ఉన్నత అధికారులు హాజరయ్యారు.




మొంథా తుపాను నేపథ్యంలో ఇరిగేషన్, శాఖ ఉన్నతాధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఏపీ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా మిగతా 2లో

## అభివృద్ధిలో అంతర్భాగం ఆరోగ్య రంగం



దేశ అభివృద్ధిలో ఆరోగ్య రంగం విడదీయరాని భాగమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు.

నాణ్యమైన ఆరోగ్య సేవలు ఏ ఒక్క పౌరుడి కూడా దూరం కారాదని నొక్కి చెప్పారు.

ఆమె ఘజియాబాద్‌లోని ఇందిరాపురంలో ప్రైవేట్ ఆస్పత్రి యశోద మెడిసిటీని ప్రారంభించారు.

ఘజియాబాద్: దేశ అభివృద్ధిలో ఆరోగ్య రంగం విడదీయరాని మిగతా 2లో

## తుపాను ప్రాంతాల్లో
# అప్రమత్తంగా ఉండాలి

**ప్రజలకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ విజ్ఞప్తి**

సహాయ, పునరావాస చర్యల్లో ప్రజలకు అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపు

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ వచ్చేనెల 4కు వాయిదా

మొంథా తుపాను నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.



మొంథా తుపాను నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మిగతా 2లో

## కవితను ఎందుకు బయటకు పంపారు



- లక్షల కోట్ల తెలంగాణ ధనాన్ని ముంచిన మీరు కూడా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హారీశ్‌రావుపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు.
- తమ శాఖలోనే ఎంత అవినీతి ఉందో ప్రజలకు తెలుసు అని, భూముల్ని ప్రజల ఆస్తుల్ని కొల్లగొట్టింది మీరేనని ఆయన ఆరోపించారు.

లక్షల కోట్ల తెలంగాణ ధనాన్ని ముంచిన మీరు కూడా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హారీశ్‌రావుపై మిగతా 2లో

## గురుకుల విద్యార్థులు కేసీఆర్
# కల నిజం చేశారు

గురుకుల విద్యార్థిని ఆత్మహత్య ఘటన.. ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

జహీరాబాద్ గురుకులం విద్యార్థులు 16 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించడంపై హర్షం

మాజీ మంత్రి హరీశ్‌రావుతో కలిసి విద్యార్థులకు సన్మానం

తెలంగాణ రాష్ట్రం ధాన్యం ఉత్పత్తిలోనే కాదు.. డాక్టర్లను ఉత్పత్తి చేయడంలోనూ నంబర్ వన్‌గా నిలుస్తుందని నిరూపించిందని, ఆ ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

జహీరాబాద్‌లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో చదివి ఎంబీబీఎస్‌లో సీట్లు పొందిన మైనారిటీ గురుకుల విద్యార్థులను, వారి తల్లిదండ్రులను తెలంగాణ భవన్‌లో కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సన్మానించారు.

పిల్లలు ప్రయోజకులైనప్పుడు తల్లిదండ్రులు చాలా సంతోషిస్తారని, ఈ విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించడంలో కేసీఆర్ పాత్ర ఉన్నందుకు తాము ఎంతో సంతోషపడుతున్నామని చెప్పారు

ఒక్క జహీరాబాద్ నుంచి 16 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించారని, ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, సైంటిస్టులు అవుతున్నారని చెప్పారు.

**డాక్టర్ల ఉత్పత్తిలోనూ తెలంగాణ నంబర్ వన్**

**ఆ ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుంది: కేటీఆర్**

**విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి బాధ్యతలేదు**

తెలంగాణ రాష్ట్రం ధాన్యం ఉత్పత్తిలోనే కాదు.. డాక్టర్లను ఉత్పత్తి చేయడంలోనూ నంబర్ వన్‌గా నిలుస్తుందని నిరూపించిందని, ఆ ఘనత కేసీఆర్ మిగతా 2లో

**రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, సైంటిస్టులు అవుతున్నారని చెప్పారు. 'ఏ తల్లీతండ్రి అయినా ఆడపిల్లని చదివించడానికి కులమతాలని చూడరు. మంచి వసతులు కల్పిస్తే చదివిస్తారు'అని ఎప్పుడూ కేసీఆర్ అంటూ ఉండేవారని గుర్తుచేసుకున్నారు.**



## గాంధీ వారసుల్లో నిజాయితీ ఉంటే..
# హామీలు అమలు చేయాలి



- కాంగ్రెస్ పాలనలో యువ వికాసం హామీ, యువ వినాశనంగా మారిపోయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు.
- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన నకిలీ హామీలతో తెలంగాణ విద్యార్థులకు అబద్ధాలు చెప్పారని ఆరోపించారు.

కాంగ్రెస్ పాలనలో యువ వికాసం హామీ, యువ వినాశనంగా మారిపోయిందని కేంద్ర మంత్రి మిగతా 2లో

## పాక్ మాకు మిత్రుడే.. భారత్‌తో బంధం వదులుకోలేం

భారత్‌ను దూరం చేసుకోలేమని చెప్పుకొచ్చారు. భారత్‌తో ఉన్న చారిత్రాత్మక, బలమైన, ముఖ్యమైన సంబంధాలను పణంగా పెట్టబోమని తెలిపారు.మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్‌తో మార్కో రుబియో ఈరోజు భేటీ కానున్నారు. ఈ నేపథ్యంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 'పాక్‌తో అమెరికా సంబంధాలపై కొన్ని కారణాల రీత్యా భారత్‌కు ఆందోళనలు ఉన్నాయి. వేర్వేరు దేశాలతో మాకు సంబంధాలు ఉండాలనేది భారత్ అర్థం చేసుకోవాలి. ఎన్నడూ భారత్‌తో బంధాలను మేం వదులుకోబోమని క్లారిటీ ఇచ్చారు.ఇదే సమయంలో పాక్‌తో వ్యూహాత్మక సంబంధాల విస్తరణలో మాకు అవకాశాలు కనిపిస్తున్నాయి. దౌత్యం, దానితో ముడిపడిన అంశాల వరకు భారతీయులు ఎంతో పరిపక్వతతో ఉంటారని నేను భావిస్తున్నాను. ఎందుకంటే మాతో సంబంధాల్లేని కొన్ని దేశాలతో భారత్‌కు అనుబంధం ఉంది. అందువల్ల ఇదంతా పరిపక్వతతో కూడిన, ఆచరణీయ విదేశాంగ విధానం' అని చెప్పుకొచ్చారు. అలాగే, రష్యాతో చమురు కొనుగోళ్ల సంబంధాలను మళ్లించుకునేందుకు భారత్ ఇప్పటికే సంసిద్ధత వ్యక్తంచేసిందని చెప్పారు.ఇదిలా ఉండగా.. మలేషియా వేదికగా ఆసియాన్ సదస్సు జరుగుతోంది. ఆసియాన్ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకునేందుకు ట్రంప్.. మలేషియా పర్యటనకు వచ్చారు. ఈ సమావేశంలో భారత ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో ప్రసంగించనున్నారు. ఆసియాన్ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, జపాన్ కొత్త ప్రధాని తకాయిచి, దక్షిణ కొరియా నేతలు కూడా పాల్గొననున్నారు.

## ఐర్లాండ్ అధ్యక్ష ఎన్నికల్లో కేథరీన్ కొన్నోలీ ఘనవిజయం

కేథరీన్ కొన్నోలీ ఘన విజయం సాధించారు. ఆమె 63.4శాతం ఓట్లతో గెలుపొందగా.. ప్రత్యర్థి హీదర్ హంఫ్రీస్ 29.5శాతం ఓట్లతో పరాజయం పాలయ్యారు.ఐర్లాండ్ అధ్యక్షురాలిగా ఎన్నికైన కేథరీన్ కొన్నోలీకి గాల్వే ఎంపీగా సేవలందించిన అనుభవం ఉంది. అలాగే బారిస్టర్, క్లినికల్ సైకాలజిస్ట్‌గా పనిచేశారు. అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం.. ఐర్లాండ్ రాజధాని డబ్లిన్‌లో జరిగిన మీడియా సమావేశంలో యూరోపియన్ యూనియన్‌పై విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్య విలువలు, శాంతి కోసం పోరాడతానని హామీ ఇచ్చారు.'నేను వినే అధ్యక్షురాలిని, ఆలోచించే అధ్యక్షురాలిని, అవసరమైనప్పుడు మాట్లాడే అధ్యక్షురాలిని అవుతాను. మనం కలిసి అందరికీ విలువ ఇచ్చే కొత్త గణతంత్రాన్ని నిర్మించగలము' అని ప్రకటించారు.

## పేట్రియాట్‌లు కొంటాం: జెలెన్‌స్కీ

గాయపడ్డారు. కీవ్‌పై వేకువజామున జరిగిన బాలిస్టిక్ క్షిపణి దాడిలో ఇద్దరు చనిపోగా, 13 మంది గాయపడ్డారు. దాడుల్లో ఒక భవనానికి నిప్పంటుకుంది. కూలిన క్షిపణి శకలాలు ఐపోరాం ప్రదేశంలో పడిపోవడంతో సమీపంలోని వాహనాలు, భవనాల కిటికీల అద్దాలు ధ్వంసమయ్యాయని అధికారులు తెలిపారు.నీప్రొపెట్రోవ్స్క్ ప్రాంతంలో జరిగిన మరో దాడిలో ఇద్దరు చనిపోగా ఏడుగురు క్షతగాత్రులయ్యారు. పలు అపార్ట్‌మెంట్ భవనాలు, నివాస గృహాలు దెబ్బతిన్నాయని అధికారులు వెల్లడించారు. రష్యా ప్రయోగించిన 9 క్షిపణులు, 63 డ్రోన్లకు గాను నాలుగు మిస్సైళ్లు, 50 డ్రోన్లను మధ్యలోనే కూల్చివేసినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపింది.నిత్యం భయపెడుతున్న రష్యా దాడుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు వెంటనే పేట్రియాట్ రక్షణ వ్యవస్థలను తమకు సమకూర్చాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా, యూరప్, జీ7 దేశాలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నగరాలకు రక్షణ కల్పించేందుకు అమెరికా నుంచి త్వరలోనే 25 పేట్రియాట్ వ్యవస్థలను కొనుగోలు చేయనున్నామన్నారు. యూకే ప్రధాని కీర్ స్టార్మర్ అధ్యక్షతన లండన్‌లో జరుగుతున్న యూరప్ దేశాల నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఒక వేళ కాల్పుల విరమణ జరక్కుంటే రానున్న రోజుల్లో రష్యా దాడుల నుంచి రక్షణ కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని జెలెన్‌స్కీకి వారు హామీ ఇచ్చారు.

## రైతు గోడు పట్టని కూటమి ప్రభుత్వం

కూటమి ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినాలేదని మాజీ మంత్రి, వైఎస్ఆర్ సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు.ప్రతికూల పరిస్థితుల మధ్య రైతులు వ్యవసాయం చేస్తుంటే వారికి అండగా నిలిచి ఆదుకోవాల్సిన ప్రభుత్వం మరింత నష్టపోయేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. విత్తనాలు, యూరియా కొరతతో రైతులు మరింతగా నష్టపోతున్నారన్నారు. కనీస మద్దతు ధర కల్పించడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. నామ మాత్రంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి తర్వాత వాటి ఊసేలేకుండా చేశారన్నారు. అధికారుల వద్ద ఉన్న లెక్కల ప్రకారం రైతుల దగ్గర 7 లక్షల టన్నుల ధాన్యం ఉంటే ప్రభుత్వం కొనుగోలు చేసింది కేవలం 10,800 టన్నులు మాత్రమేనని ఆరోపించారు.గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో రాష్ట్ర వ్యాప్తంగా 1.50 లక్షల ఎకరాల్లో పంట ముంపుబారిన పడినట్టు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారని అన్నారు. కానీ క్షేత్రస్థాయిలో 2.50 లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిందని తెలుస్తోందన్నారు. ఒక్క వరి పంటకు మాత్రమే లక్ష ఎకరాల్లో నష్టం జరిగిందని అంచనాలున్నాయి అన్నారు. అత్యధికంగా కర్నూలు, ప్రకాశం, విజయనగరం, కాకినాడ, పల్నాడు జిల్లాల్లో అపార నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. మొంథా తుపాను తీరం దాటితే కుంభవృష్టి తప్పదని వాతావరణ శాఖ చెబుతోందని, అదే జరిగితే కృష్ణా, గోదావరి డెల్టాలో వరిపంట దాదాపు తుడుచుకుపెట్టుకుపోయే ప్రమాదం ఉందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇదే అదనుగా భావించి పంట రంగు మారినట్టుగా, తేమ శాతం ఎక్కువ ఉందనే సాకుతో దళారులు ధర తగ్గించేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా పత్తి, మొక్కజొన్నతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు.ఈ ఏడాది కూడా యూరియా కొరత వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయని కాకాణి గోవర్ధన్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి నచ్చినట్టు కాకుండా రైతుల అవసరాల మేరకు యూరియా బస్తాలు పంపిణీ చేసి ఆదుకోవాలన్నారు. రేషన్ సరుకులు మాదిరిగా మూడు బస్తాలు ఇస్తామంటే కుదరదన్నారు. రైతులు సమృద్ధిగా కొనుగోలు చేసే విధంగా యూరియాను అందుబాటులో ఉంచాలని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారానికి తక్షణ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు.

## కర్నూలు బస్సు దుర్ఘటనపై వైసీపీ దుష్ప్రచారం

ఏపీలో అర్ధరాత్రి బెల్టు షాపులు నడుస్తున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కర్నూలు ప్రమాదంపై ఏపీ ప్రభుత్వం వెంటనే స్పందించిందని గుర్తుచేశారు. ఇవాళ(సోమవారం) అమరావతి వేదికగా మీడియాతో మాట్లాడారు ఆలపాటి రాజేంద్రప్రసాద్.ఈ ఘటన జరిగిన సమయంలో దుబాయ్‌లో సీఎం చంద్రబాబు ఉన్నారని.. అక్కడి నుంచి వెంటనే స్పందించారని తెలిపారు. మంత్రులకు ఘటన స్థలానికి వెళ్లి... సహాయక చర్యలు వేగంగా జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారని పేర్కొన్నారు. చనిపోయిన బైకర్ మద్యన్ని బెల్ట్ షాపులో కొనుగోలు చేయలేదని, ప్రభుత్వ అనుమతి పొందిన లైసెన్స్‌డ్ దుకాణం నుంచే కొనుగోలు చేసినట్లు సీసీటీవీ ఫుటేజీలో క్లారిటీగా ఉందని నొక్కిచెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే రాష్ట్రంలో మద్యం షాపులు నడుస్తున్నాయని ఉద్ఘాటించారు. కర్నూలు ఘటనకు కారణమైన ట్రావెల్స్ బస్సుకు పర్మిట్, లైసెన్స్, ఇన్సూరెన్స్ సరైనా పత్రాలు లేవనే విధంగా తప్పుడు కథనాలని బ్లూ మీడియా ప్రసారం చేసిందని దుయ్యబట్టారు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్.సిద్ధాంతపరంగా రాజకీయ పోరాటాలు చేయెచ్చు కానీ ఇలాంటి విషయంలో రాజకీయాలు చేస్తారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇలాంటి సమయంలో కర్నూలు బస్సు ఘటన రాజకీయాలకు అవసరమా..? అని నిలదీశారు. వైసీపీ హయాంలో కల్తీ మద్యంతో చాలామంది చనిపోయారని ఆరోపించారు. మద్యం కుంభకోణంలో వైసీపీ నాయకులు జైలుకెళ్లారని విమర్శించారు.

## కవితను ఎందుకు బయటకు పంపారు

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు.తమ శాఖలోనే ఎంత అవినీతి ఉందో ప్రజలకు తెలుసు అని, భూముల్ని ప్రజల ఆస్తుల్ని కొల్లగొట్టింది మీరేనని ఆయన ఆరోపించారు. అద్దంకి దయాకర్ మీడియాతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో తమరు ఎన్ని ఇల్లు కట్టారు?.. తమ మంత్రులు మాట్లాడే హక్కు తమకు ఎక్కడిదని ప్రశ్నించారు. తమ అవినీతిని రాష్ట్ర ప్రజలు మర్చిపోరని, లేనిపోని ఆరోపణ చేస్తే ప్రజలు మిమ్మల్ని పట్టించుకోరన్నారు.తమ డబ్బా తమరే కొట్టుకోవడం తప్ప... ఎవరైనా మాట్లాడుతున్నారా అని అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. కేసీఆర్ బయటకి వచ్చి తన కూతురిని ఎందుకు పంపించారో ఒక స్టేట్మెంట్ ఇవ్వమనండి అని ఆయన సవాల్?విసిరారు. కిందపడినా కూడాపై చేయి మాదే అనుకొని బీఆర్ఎస్ నేతలు భ్రమ పడుతున్నారని అద్దంకి దయాకర్‌విమర్శించారు.

## గాంధీ వారసుల్లో నిజాయితీ ఉంటే.. హామీలు అమలు చేయాలి

బండి సంజయ్ విమర్శించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన నకిలీ హామీలతో తెలంగాణ విద్యార్థులకు అబద్ధాలు చెప్పారని ఆరోపించారు. రాహుల్ గాంధీ తన యాత్రలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా విద్యార్థుల దుస్థితి గురించి మాట్లాడారు. హైదరాబాద్ యువజన ప్రకటనలో ప్రియాంక గాంధీ రూ.4,000 కోట్ల బకాయిలను క్లియర్ చేస్తామని ప్రతిజ్ఞ కూడా చేశారని బండి సంజయ్ గుర్తు చేశారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని బండి సంజయ్ ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.10,000 కోట్లు దాటాయని తెలిపారు. దసరాకు ముందు ప్రైవేట్ కాలేజీలకు హామీ ఇచ్చిన రూ.600 కోట్లు ఇంకా విడుదల కాలేదని పేర్కొన్నారు. నవంబర్ నుంచి మూసివేయడానికి కళాశాలల యాజమాన్యాలు సిద్ధమవుతున్నాయని చెప్పారు. ఒకవైపు తల్లిదండ్రులు అప్పుల్లో మునిగిపోతున్నారు, మరోవైపు కాలేజీలో సర్టిఫికెట్లు నిలిపివేసినందుకు విద్యార్థులు భవిష్యత్తు కోసం ఆశను కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో ఎన్నికలకు ముందు విద్యార్థుల కోసం సోదరుడు–సోదరి నినాదాలు చేశారని బండి సంజయ్ మండిపడ్డారు. ఎన్నికల కోసం తెలంగాణ విద్యార్థులను ఉపయోగించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు వారి అవసరం తీరడంతో విద్యార్థులను వదిలిపెట్టారని విమర్శించారు. గాంధీ వారసులుగా నిజాయితీ మిగిలి ఉంటే, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయడం ద్వారా వారు దానిని నిరూపించుకోవాలని బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# ఎమ్మెల్యేలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి

అధికంగా ఉండే నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.ప్రస్తుత సమాచారం ప్రకారం తుపాను కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ శాఖలన్నీ సమష్టిగా పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. అవసరమైతే సహాయక చర్యలలో కూటమి పార్టీల కార్యకర్తలు కూడా పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. తుపాను ప్రభావిత తీరప్రాంతాలు, లంక గ్రామాల్లోని ప్రజల కోసం తక్షణమే సహాయ శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆ శిబిరాలలో నిరాశ్రయులకు అవసరమైన ఆహారం, తాగునీరు వంటి సౌకర్యాలను సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు.భారీ వర్షాల కారణంగా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, దీనిని నివారించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి లోకేశ్ సూచించారు. అత్యవసర వైద్య సేవల కోసం అంబులెన్స్‌లు, మందులను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అదేవిధంగా, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా సంబంధిత శాఖ సిబ్బంది పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తుపాను సమయంలో కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినకుండా చూసే బాధ్యతను సెల్ ఫోన్ ఆపరేటర్లు తీసుకోవాలని కోరారు.భారీ వర్షాలకు చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం ఉన్నందున ఇసుక బస్తాలు, యంత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పంట పొలాల్లో నీరు నిలిచిపోయే ప్రమాదం ఉన్నందున, నీటిని బయటకు పంపేందుకు అవసరమైన ఆయిల్ మోటార్లను సిద్ధంగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. 'మొంథా' తుపాను పరిస్థితులను గమనిస్తూ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, బాధితులకు ఏ సాయం అవసరమైనా స్పందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం 24 గంటలూ సిద్ధంగా ఉంటుందని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు.మొంథా తుపాను ప్రభావం అధికంగా ఉండే నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు అంతా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు మంత్రి నారా లోకేష్.ప్రస్తుత సమాచారం ప్రకారం కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఆ ప్రాంతంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలకు అవసరమైన సాయం అందించాలని సూచించారు. అవసరమైతే కూటమి పార్టీలకు చెందిన కేడర్ ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆజ్ఞాపించారు. తుపాను ప్రభావిత తీరప్రాంతాలు, లంక గ్రామాల్లోని ప్రజల కోసం ముందస్తుగా సహాయ శిబిరాలను ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఆయా శిబిరాల్లోని నిరాశ్రయులకు అవసరమైన ఆహారం, నీరు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు మంత్రి నారా లోకేష్.భారీ వర్షాల కారణంగా ఎలాంటి అంటురోగాలు ప్రబలకుండా వైద్యా, ఆరోగ్య శాఖ సిబ్బంది చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అత్యవసర వైద్యసేవల కోసం అంబులెన్స్‌లు, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఆ శాఖ సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆజ్ఞాపించారు. కమ్యూనికేషన్ సమస్యలు తలెత్తకుండా సెల్‌ఫోన్ ఆపరేటర్లు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు మంత్రి నారా లోకేష్. పంటపొలాల్లో నీరు నిలిచిపోయే అవకాశం ఉన్నందున ఆయిల్ మోటార్లు సిద్ధంగా ఉంచుకోవాలని మార్గనిర్దేశం చేశారు. మొంథా తుపాను పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# గురుకుల విద్యార్థులు కేసీఆర్ కల నిజం చేశారు

ప్రభుత్వానికే దక్కుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జహీరాబాద్‌లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో చదివి ఎంబీబీఎస్‌లో సీట్లు పొందిన మైనారిటీ గురుకుల విద్యార్థులను, వారి తల్లిదండ్రులను తెలంగాణ భవన్‌లో కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సన్మానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, పిల్లలు ప్రయోజకులైనప్పుడు తల్లిదండ్రులు చాలా సంతోషిస్తారని, ఈ విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించడంలో కేసీఆర్ పాత్ర ఉన్నందుకు తాము ఎంతో సంతోషపడుతున్నామని చెప్పారు. ఒక్క జహీరాబాద్ నుంచి 16 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించారని, ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, సైంటిస్టులు అవుతున్నారని చెప్పారు. 'ఏ తల్లీతండ్రి అయినా ఆడపిల్లని చదివించడానికి కులమతాలని చూడరు. మంచి వసతులు కల్పిస్తే చదివిస్తారు'అని ఎప్పుడూ కేసీఆర్ అంటూ ఉండేవారని గుర్తుచేసుకున్నారు. అందుకు నిదర్శనంగా రైతు కుమార్తె, జర్నలిస్టు కుమార్తె, ఆటో డ్రైవర్ కుమార్తె ఎంబీబీఎస్ సీట్లు సాధించి ఈరోజు గర్వంగా మనముందు నిలబడ్డారని పేర్కొన్నారు. ఎంబీబీఎస్ సాధించిన విద్యార్థులంతా మరికొందరు పేద విద్యార్థులకు సాయం చేయాలని సూచించారు. హరీశ్‌రావు మాట్లాడుతూ, కేసీఆర్ గురుకుల పాఠశాలలు పెట్టి మైనార్టీలకు నాణ్యమైన విద్యను అందించారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో 203 మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసింది కేసీఆర్ అని గుర్తుచేశారు.

గురుకులాలు మా జీవితాలను మార్చేశాయి

కేసీఆర్ ప్రవేశపెట్టిన మైనార్టీ గురుకుల పాఠశాలలు తమ జీవితాలను మార్చేశాయని ఎంబీబీఎస్ సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు వారి అభిప్రాయాలు పంచుకున్నారు. 'మేము ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు మా అబ్బాయిని మైనార్టీ గురుకుల పాఠశాలలో చదివించాం. ఈరోజు మా కుమారుడు డాక్టర్ చదువుతున్నాడు'అని ఎంబీబీఎస్ సీటు సాధించిన ఒబేదు తండ్రి, ఆటోడ్రైవర్ ఇబ్రహీం తన సంతోషాన్ని పంచుకున్నారు. మరో విద్యార్థిని తాసిల్ కమల్ మాట్లాడుతూ, 'నీట్‌లో 444 మార్కులు వచ్చాయి. వనపర్తి గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ ఫ్రీ సీట్ సాధించాను'అని తెలిపారు. రైతు కుమార్తె ఫిర్దోస్ మాట్లాడుతూ.. 'నేను జహీరాబాద్ మైనార్టీ గురుకులంలో ఐదో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు చదివాను. మేం అయిదుగురం అక్కా చెల్లెళ్లము. ఒక తమ్ముడు ఉన్నారు. మా తండ్రి రైతు. తిండికి కూడా చాలా కష్టంగా ఉండేది. అలాంటి మేము ఫీజులు కట్టి స్కూళ్లలో చదవలేకపోయాం. మైనార్టీ గురుకులాల వల్లే నేను చదవగలిగాను'అని పేర్కొన్నారు. జర్నలిస్ట్ కుమార్తె ప్రియా ఏంజెల్ మాట్లాడుతూ, 'నేను వనపర్తి గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఫ్రీ సీటు సాధించాను. నా తండ్రికి సరైన వేతనం లేనందువల్ల ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండేవాళ్లం. 2016లో జహీరాబాద్ గురుకులంలో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు చదివాను. ఈ గురుకులం మా జీవితాలను మార్చేసింది'అని హర్షం వ్యక్తంచేశారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని పీవీ రంగారావు తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న వర్షిత (15) ఆత్మహత్య రాష్ట్రంలో కలకలం రేపింది.వర్షిత తోటి విద్యార్థినులతో టిఫిన్ చేసి, రూమ్ లో బుక్ మర్చిపోయానంటూ హాస్టల్ కు వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. గురుకుల విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం హృదయ విదారకమన్నారు.రాష్ట్రంలో రెండేళ్లలో 100 మందికి పైగా విద్యార్థులు మరణించారని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గురుకుల పాఠశాలలు ఈ స్థాయికి చేరుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి బాధ్యతలేదంటూ ఫైరయ్యారు. సానుభూతి, జవాబుదారీతనం అసలే లేవని దుయ్యబట్టారు.కాగా.. దీపావళి సెలవులకు ఇంటికి వెళ్లొచ్చిన తర్వాత వర్షిత ఆత్మహత్య చేసుకోవడంతో ఇంటికి దూరంగా ఉండటమే కారణమని పోలీసులు తొలుత భావించారు. కానీ.. ఇటీవలే వర్షిత జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకుంది. స్కూల్ టాపర్ కూడా అని తోటి విద్యార్థినులు చెప్పడంతో అసలు విషయం బయటపడింది. దీపావళికి ఇంటికెళ్లి వచ్చాక ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ వేధిస్తున్నారని, తనను ఇంటికి తీసుకెళ్లిపోవాలని వర్షిత తల్లిదండ్రులకు కాల్ చేసి చెప్పింది. స్కూల్లో వస్తువుల్ని దొంగిలించినందుకు ఆమె వారిపై ఫిర్యాదు చేయడమే ఇందుకు కారణంగా తెలిసింది. పేరెంట్స్కు ఫోన్ చేసిన గంట తర్వాత వర్షిత సూసైడ్ చేసుకుంది. మృతదేహాన్ని కూడా అంబులెన్సుకు బదులు ట్రాక్టర్లో తరలించడం అందరినీ కలచివేసింది.

# తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఇరిగేషన్ శాఖ పూర్తి అప్రమత్తంగా ఉండాలి

సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకి కడా స్పెషల్ కమిషనర్ ప్రశాంతి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహ మూర్తి, సఈలు, ఎస్‌ఈలు, ఈఈలు, ఇతర ఉన్నత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులకి తుపాను నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై మంత్రి నిమ్మల దిశానిర్దేశం చేశారు.తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఈ స్థాయి నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. గేట్లు, స్ల్యూయిజ్‌లు, సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో, తనిఖీ చేయాలని సూచించారు. చెరువులు, కాల్వగట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేయాలని ఆజ్ఞాపించారు. దిగువకు నీరు విడుదల చేసే ముందు, సమీప ప్రవాహ ప్రాంత ప్రజలకు ముందస్తు హెచ్చరికలు చేయాలని మార్గనిర్దేశం చేశారు.ఎన్టీఆర్ జిల్లాలో వర్షపాతాన్ని దృష్టిలో పెట్టుకుని, బుడమేరు డైవర్షన్ ఛానెల్‌పై నిరంతర నిఘా ఉంచాలని దిశానిర్దేశం చేశారు. వెలగలేరు రెగ్యులేటర్ నుంచి ఎనికేపాడు యూటీ వరకు విజయవాడ నగర పరిధిలో ఓల్డ్ బుడమేరు మొత్తం ప్రవాహానికి అడ్డంకులు తొలగించాలని ఆదేశించారు. ఎర్ర కాలువ, యనమదురు డ్రైన్, బురద కాలువ, సుద్ద వాగు, ఏలేరు రిజర్వాయర్, రైవాడ కాలువ వంటి వాటిపై నిరంతర నిఘా పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్, రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పోలీస్, విద్యుత్, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్, శాఖలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని మంత్రి నిమ్మల రామానాయుడు దిశానిర్దేశం చేశారు.బలోపేతమే లక్ష్యంగా భారత్ ముందుకెళ్తుందని ప్రధాని మోదీ ప్రకటించారు. అనిశ్చిత పరిస్థితుల్లోనూ ప్రపంచ సుస్థిరతకు, ప్రగతికి భారత్–ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం శక్తివంతమైన పునాదిగా మారుతోందని మోదీ వ్యాఖ్యానించారు. మలేసియాలోని కౌలాలంపూర్ నగరంలో ప్రారంభమైన ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో మోదీ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ శాంతిభద్రతలకు ఉగ్రవాదం పెను ముప్పుగా పరిణమించిందని, దీనిని ఎదుర్కొనేందుకు అందరం సమైక్యంగా ఉండాల్సిన అవసరం ఏర్పడిందని మోదీ అన్నారు. ఆసియాన్ ఇండియా ట్రేడ్ ఇన్ గూడ్స్ అగ్రిమెంట్(ఏఐటీఐజీఏ)ను వీలైనంత త్వరగా సమీక్షించాలని మోదీ అభిలషించారు. మోదీ ప్రసంగ వివరాలను తర్వాత భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. "ఏఐటీఐజీఏ ఒప్పందం 15 ఏళ్ల క్రితం అమల్లోకి వచ్చింది. ఇప్పుడు భారత్ ఆసియాన్ దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు బలోపేతమైతే ఇరు దేశాల ప్రజలు ఎంతో ప్రయోజనం పొందుతారు. ప్రాంతీయ సహకారం సైతం ఇనుమడిస్తుంది"అని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ సందర్భంగా ఆసియాన్, భారత్‌ల ఆర్థిక ప్రగతికి బాటలువేసే కీలకమైన సుస్థిర పర్యాటకంపై ఇరువర్గాలు ఒక ప్రకటన విడుదలచేశాయి. "ఇండోపసిఫిక్‌లో ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య(ఆసియాన్) కూటమికి భారత్ గట్టి మద్దతుదారుగా నిలుస్తోంది. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం అమలు కోసం ఆసియాన్ భారత్ ప్లాన్ ఆఫ్ యాక్షన్‌కు మద్దతు పలుకుతున్నాం. త్వరలో రెండో ఆసియాన్%–%భారత్ రక్షణ మంత్రుల సమావేశం, రెండో ఆసియాన్ భారత్ నౌకావిన్యాసాలు జరుపుదాం"అని మోదీ అన్నారు. "విశ్వమానవాళిలో నాలుగో వంతు జనాభాకు భారత్, ఆసియాన్ దేశాలే ప్రాతినిధ్యంవహిస్తున్నాయి. జనాభాను మాత్రమే కాదు మనం అత్యంత చరిత్రాత్మకమైన ఒప్పందాలు, విలువల బంధాలతో పెనవేసుకుపోయా. గ్లోబల్ సౌత్‌లో మనం కలిసి ముందడుగువేస్తున్నాం. కేవలం వాణిజ్య భాగస్వాములం కాదు సాంస్కృతిక సహచరులం. భారత్ అవలంభిస్తున్న యాక్ట్ ఈస్ట్ పాలసీకి ఆసియాన్ అనేది పునాదిరాయి.

# తుపాను ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఈనెల 28న (మంగళవారం) అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో వైఎస్సార్‌సీపీ తలపెట్టిన ర్యాలీని నవంబరు 4వ తేదీకి వాయిదా వేశామని ఆయన తెలిపారు. అలాగే, తుపాను నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయ, పునరావాస చర్యల్లో ప్రజలకు అండగా ఉండాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రానికి మొంథా తుపాను ముప్పు ముంచుకొస్తుంది. మొంథా తుఫాను ప్రభావంతో జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ క్యాడర్‌ను అప్రమత్తం చేశారు.మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు సిద్దంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన సహాయ, పునరావాస చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 28న తలపెట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసన ర్యాలీలు వాయిదా వేశారు. నవంబర్ 4 న ర్యాలీలను నిర్వహించాలని పేర్కొన్నారు.మాట్లాడిన ఆయన.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎర్రగడ్డ నుంచి తెలంగాణ భవన్ వరకూ ఆయన ఆటోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ఆటో డ్రైవర్ల పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 161 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, ఆ కుటుంబాలన్నీ ఇప్పుడు రోడ్డుమీద పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన ఆటో కార్మికుల ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. అలాగే ఆటో కార్మికులంతా ధైర్యంగా, ఓర్పుగా ఉండాలని, ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు. తెలంగాణ భవన్ వరకూ రమేష్ గౌడ్ అనే వ్యక్తి ఆటోలో వచ్చానని, ఆటో తోలుతూ తన కొడుకు స్కూల్ ఫీజు కట్టలేకపోతున్నానని, ఇంటి అద్దె, ఖర్చులు, ఆటో ఫైనాన్స్ అన్ని ఖర్చులు ఎక్కువైపోతున్నాయని అతను వాపోయాడన్నారు. రూ.5 వేల కోట్లు ఖర్చుపెట్టి రోడ్లు వేస్తున్న ప్రభుత్వానికి.. ఆటోడ్రైవర్లకు ఇచ్చేందుకు డబ్బులు లేవని అబద్ధాలు చెప్పడం దారుణమన్నారు.ఆటోడ్రైవర్లను ఆదుకుంటామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. వారిని మోసం చేసిందని ఆరోపించారు. ఢిల్లీకి మూటలు పంపుతున్న రేవంత్ సర్కార్ ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు మాత్రం ముందుకు రావడంలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ సర్కారుకు వాటాల మీద ఉన్న శ్రద్ధ ఆటోడ్రైవర్లపై లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామనిచెప్పి రాహుల్ గాంధీ మాట తప్పారని, ఆటో కార్మికులకు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1500 కోట్లు బాకీ పడిందన్నారు. పక్కరాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదికే ఆటోడ్రైవర్లకు రూ.15 వేలు ఇచ్చారని, రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండేండ్లవుతున్నా ఇంకా హామీ ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడం పట్ల చంద్రబాబు నాయుడికి ఉన్న చిత్తశుద్ధి రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. ఆటోడ్రైవర్ల సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని, వారికి ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# అభివృద్ధిలో అంతర్భాగం ఆరోగ్య రంగం



భాగమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. నాణ్యమైన ఆరోగ్య సేవలు ఏ ఒక్క పౌరుడి కూడా దూరం కారాదని నొక్కి చెప్పారు. ఆమె ఘజియాబాద్‌లోని ఇందిరాపురంలో ప్రైవేట్ ఆస్పత్రి యశోద మెడిసిటీని ప్రారంభించారు. 'ప్రభుత్వ ప్రాధామ్యాల్లో ప్రజలను వ్యాధుల బారిన పడకుండా రక్షణ కల్పించడం, ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపర్చడం కూడా ఉన్నాయి. అందుకే, దేశవ్యాప్తంగా ఆరోగ్యరంగంలో మౌలిక వనరుల కల్పన, వైద్య సేవల విస్తరణ నిరంతరం కొనసాగుతూనే ఉంది. ఇలాంటి ప్రయత్నాల ఫలితంగానే ఆరోగ్యకరమైన, అభివృద్ధి చెందిన భారత్ కల సాకారమవుతుంది'అని ముర్ము తెలిపారు. అభివృద్ధి దిశగా దేశం వేగంగా ముందుకు సాగాలంటే ప్రతి పౌరుడూ ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరముందన్నారు. నాణ్యమైన వైద్య సేవలను మారుమూల ప్రాంతాల్లోనూ అందించేందుకు ప్రైవేట్ రంగం కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడికీ మెరుగైన వైద్యసేవలను అందించాలన్న లక్ష్యం నెరవేరాలంటే ప్రైవేటు సంస్థలు సైతం తమ అమూల్యమైన సేవల అందుబాటులోకి తేవాల్సిన అవసరముందని రాష్ట్రపతి తెలిపారు. ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న వైద్య నిపుణులంతా దేశానికీ కూడా సేవలందిస్తున్నట్లేనన్నారు. కేన్సర్ చికిత్సకు వాడే జీన్ థెరపీ వంటి దేశీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ఐఐటీ%–%బాంబే వంటి సంస్థలతో సంబంధాలను కలిగి ఉండాలని సూచించారు. 'ఎంతో అంకితభావంతో పనిచేస్తున్న మిమ్మల్ని అభినందిస్తున్నాను. దేశ ప్రయోజనాలే ప్రాతిపదికగా ఎంతో సేవాభావంతో నిజాయతీగా పనిచేస్తున్న యశోద ఆస్పత్రి యాజమాన్యానికి ప్రశంసలు'అని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. తల్లి పేరుతో యశోద మెడిసిటీ ఆస్పత్రిని నెలకొల్పిన చైర్మన్ డాక్టర్ అరోరాను రాష్ట్రపతి ఈ సందర్భంగా ప్రశంసించారు. కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావంపై హాసన్ బాధ సర్పంచ్ సతీష్ రావు అవగాహన.





**రామచంద్రపురం, అక్టోబర్ 27( శ్రీచక్ర)** రామచంద్రపురం మండలం హాసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో పంచాయతీ రెవిన్యూ సచివాలయం సిబ్బంది గ్రామస్థులకుమొంథా తుఫాన్ ప్రభావంపై పూరి గుడిసెలు,శిధిలావస్థలో ఉన్న ఇళ్ళలకు తిరిగి,గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో ముందస్తు పునరావస చర్యలు చేపట్టారు. సర్పంచ్ మాట్లాడుతూ జెడ్ పి పి ఎచ్ స్కూల్,కమ్యూనిటీ హాల్స్ లలో ఉండడానికి అన్ని వసతులతో పాటు భోజనాలు ఏర్పటు చేసామని కావున గ్రామస్థులు ఎక్కడికీ ప్రయాణాలు చేయకుండా సురక్షితమైన ప్రాంతాలలో ఉండాలని, పశువులను కూడా సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు.నేలకొరిగిన పంట పొలాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి, వి ఆర్ ఓ నరహరశెట్టి సత్తిబాబు, సచివాలయం రెవిన్యూ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వస్తువులు పై మున్సిపల్ కమిషనర్ అవగాహన.



**రామచంద్రపురం,అక్టోబర్ 27( శ్రీచక్ర)** రామచంద్రపురం పురపాలక సంఘం నందు మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్ రాజు అధ్యక్షతన హోటల్ , పాస్ట్ ఫుడ్ వర్తకుల సంఘం సభ్యులకు నిషేధిత ప్లాస్టిక్ వస్తువులపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈమేరకు సోమవారం రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ వస్తువులు వాడరాదని ,10 రకాల ప్లాస్టిక్ కి ప్రత్యామ్నాయ వస్తువులను స్టాల్స్ పెట్టి ప్రదర్శన ద్వారా వర్తకులలో అవగాహన కల్పించారు. ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు అడిగిన బయో డిగ్రీడబుల్ కవర్లు అనగా నేలలో కరిగే మొక్క జొన్న కంకి తో తయారుచేసిన కవర్లు మాత్రమే ఇవ్వవలేనని మరియు వాటికి ఐదు రూపాయలు ఛార్జిలను వసూలు చేసుకొన వచ్చునని సూచించారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన సూచనలు , జీవోలను వివరిస్తూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ గురించి వివరించారు. రామచంద్రపురం పరిధిలో గల హోటలలో, టిఫిన్, పానీపూరి బండ్లు, పళ్ళ దుకాణాలు, కిరాణా దుకాణాలు నిర్వహించే అందరూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ ,ఫుడ్ సేఫ్టీ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఆహార పదార్థాలు అమ్మేవారు నిల్వ ఆహర పదార్ధాలను అమ్మినట్లయితే తగిన జరిమానా విధిస్తామని హెచ్చరించారు. సమావేశానికి హోటల్ వర్తకుల ప్రెసిడెంట్ కె.శివ, ట్రెజ్జరరు చిన్ని స్వామి, సెక్రెటరీ రాజు, నవీన్ లు, తధితర వర్తకుసంఘ సభ్యులు పాల్గొన్నారు. ముంధా తుఫాను దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, నిత్యవసర సరుకులు అవసరమేరకు సమకూర్చుకోవాలని విద్యుత్ అంతరాయాలు ఏర్పడినట్లు అయినా కొవ్వొత్తులు అందుబాటులో ఉంచుకోవాలని ఏదైనా అత్యవసరం అయితే పురపాలక సంఘ కార్యలయం నందు ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ నెం. 08857 242349 నకు సంప్రదించవలసినదిగా పట్టణ ప్రజలకు తెలియజేసారు.


# ప్రత్యేక ఆధార్ కేంద్రాలను పరిశీలించిన ఏఓ త్రివిక్రమరావు.




**సత్యవేడు, అక్టోబర్ 27(శ్రీచక్ర):** తిరుపతి జిల్లా,సత్యవేడు పట్టణం ప్రభుత్వ ఉన్నత పాఠశాల,మదనంబేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక ఆధార్ కేంద్రాలను స్థానిక మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు పరిశీలించారు.జిల్లా అధికార ఆదేశాల ప్రకారం ప్రత్యేక ఆధార్ క్యాంపులను మండల పరిషత్ అధికారులు ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా పట్టణంలోనే ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చెరివి డిజిటల్ అసిస్టెంట్ విజయ శంకర్,మదనంబేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో రాజగోపాలపురం డిజిటల్ అసిస్టెంట్ చంద్రశేఖర్ ఆధార్ కేంద్రాలను నిర్వహించడంతో పలువురు ఆధార్ నమోదు చేసుకున్నారు.ప్రధానంగా కొత్త ఆధార్ కార్డు నమోదు,ఆధార్ చిరునామా,పేర్లు తప్పొప్పులు సరి చేయడం వంటివి నమోదు చేయడం జరిగింది.ఈ క్రమంలో మరికొందరు వేలిముద్రలు అప్డేట్ కూడా చేసుకున్నట్టు ఈ సందర్భంగా పరిపాలన అధికార త్రివిక్రమరావు పేర్కొన్నారు.ఆధార్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించడం జరిగింది.అయితే ఆధార్ నమోదు,మార్పులు చేర్పులపై చెరుకులపై అధిక సంఖ్యలో ప్రజలు ఆధార్ కేంద్రాల వద్ద క్యూ కట్టడంతో కొన్ని పెండింగ్లో పడ్డట్టు తెలిసింది.అయితే మూడు రోజులపాటు నిర్వహించాల్సిన ఆధార్ క్యాంపులను తుఫాను వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రస్తుతం తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు,వాతావరణ పరిస్థితులు అనుకూలించగానే తిరిగి మళ్ళీ ప్రత్యేక ఆధార్ క్యాంపు నిర్వహిస్తామని మండల పరిషత్ అధికారులు స్పష్టం చేశారు.

# శ్రీ గంగాభవాని పార్వతీ సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయానికి అపూర్వ విరాళాలు





**మార్కాపురం అక్టోబర్ 27 శ్రీ చక్ర:** మార్కాపురం తర్లుపాడు లో వెలసిన శ్రీ గంగాభవాని పార్వతీ సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి పలువురు దాతలు పెద్ద మొత్తంలో విరాళాలు అందించారు. ఈ విరాళాలతో ఆలయానికి సంబంధించిన ముఖ్యమైన పనులను పూర్తి చేసినట్టు ఆలయ ధర్మకర్త నేరెళ్ల కార్తీక్ తెలిపారు. దాతలకు దేవస్థానం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్య విరాళాలు, దాతల సహకారం తో గర్భగుడి తలుపులు45,000 త ్లో తర్లుపాడు వాస్తవ్యులువాడేల కృష్ణ ప్రసాద్ శర్మలి, సొసైటీ బ్యాంక్ మేనేజర్, స్వామివార్ల పీఠం ?30,000 తో మార్కాపురం వాస్తవ్యులు రామడగు సుబ్బారావుస్వామి వారికి ఇత్తడి ముఖ కవచం 30,000 తో హైదరాబాద్ వారు పోలేపల్లివెంకటశ్రీధర్బాబులి(నారాయణకుమారుడు),ఆలయ ధర్మకర్త అయిన నేరెళ్లకార్తీక్‌లికుఅందజేశారు నేరెళ్ల కార్తీక్మాట్లాడుతూ,దేవాలయ పనులకు చేయూతనందించిన దాతలఉదారతఅభినందనీయమన్నారు.దాతలందరికీస్వామివారిఆశీస్సులుఎల్లప్పుడూఉండాలనికోరుకున్నారు. ఈ విరాళాలు ఆలయ అభివృద్ధికి,నిత్యకైంకర్యాల నిర్వహణకుఎంతోఉపయోగపడతాయని ఆయన తెలిపారు.

# రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ సన్మానించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

**మార్కాపురం అక్టోబర్ 27 శ్రీ చక్ర:** ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగానికి రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ గా, నియమితులైన మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ చిర్లంచెర్ల బాల మురళీ కృష్ణ ని సన్మానించి మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు ,మరియు పట్టణ వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# మొంథా తుపాను పట్ల అప్రమత్తంగా ఉండండి .

## డివిజన్ పరిధిలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు.
## నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటన.
## ఆర్డీవో దేవరకొండ అఖిల.





**రామచంద్రపురం, అక్టోబర్ 37( శ్రీచక్ర)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రకృతి విపత్తులు , నిర్వహణ శాఖ సూచనలు మేరకు రానున్న మొంథా తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు.ఈమేరకు ఆమె నియోజకవర్గంలో సోమవారం విత్రుతంగా పర్యటించి పునరావాస కేంద్రాలను ఏర్పాటు తీరుని పరిశీలించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోవు మూడు రోజుల్లో మొంథా తుఫాన్ కారణంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మీదుగా తీవ్ర ఈదురు గాలులు , భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరా. మొంథా తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా. రావిరాల మహేష్ కుమార్. అన్ని మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో ప్రజలు అందరికి, అధికారులు అందరూ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ,కంట్రోల్ రూములు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు.ఆర్డీవో డి.అఖిల, రామచంద్రపురం మండలంలో మాలపాడు గ్రామము నందు ఎం.పి.పి స్కూల్ మరియు వెంకటాయపాలెం గ్రామము నందు జిల్లా పరిషత్ హై స్కూల్లోను, కే.గంగవరం మండలం లో గంగవరం, కోటిపల్లి గ్రామములలో జిల్లా పరిషత్ హైస్కూల్ గంగవరం, కోటిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన పునరావాసకేంద్రం లను తనిఖీ చేసి అక్కడ ప్రజలకు కావాల్సిన ఏర్పాట్లను సందర్శించి, ముందుగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న వారు సురక్షిత ప్రాంతములకు లేదా ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రములకు వెంటనే వెళ్ళు విధముగా చర్యలు తీసుకోమని మండల అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశములు మేరకు రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్న మండల స్థాయి కార్యాలయంలలో మండల అధికారులతోనూ మరియు రెవెన్యూ డివిజన్ అధికారి, రామచంద్రపురం వారి కార్యాలయం నందు డివిజనల్ స్థాయి అధికారులతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైయిందని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో రామచంద్రపురం, కే.గంగవరం, మండపేట, కపిలేశ్వరపురం, రాయవరం మండలాల లో మరియు మండపేట, రామచంద్రపురం మున్సిపాలిటీలలో తుఫాను కారణంగా ఎటువంటి సమస్యలు మీ దృష్టికి వచ్చినా డివిజనల్ స్థాయి కంట్రోల్ రూమ్ లేదా మండలస్థాయి కంట్రోల్ రూమ్ కు ప్రజలు వెంటనే సంప్రదించాలని కోరారు . డివిజన్ కంట్రోల్ రూమ్ దృష్టికి వచ్చినటువంటి సమస్యలను వెంటనే మండల స్థాయి సంబందిత అధికారులకు తెలియజేసి పరిష్కరించే విధము గా చర్యలు తీసుకొను నిమిత్తం డివిజనల్ స్థాయి అన్ని డిపార్ట్మెంట్ల అధికారులతో కంట్రోల్ రూమును రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ కార్యాలయము నందు ఏర్పాటు చేసారు. రెవిన్యూ డివిజనల్ కార్యాలయము, రామచంద్రపురం - 08857-245166తహాశీల్దారు, రామచంద్రపురం - 9849386738, తహాశీల్దారు, కే.గంగవరం - 9030422739, తహాశీల్దారు, మండపేట - 7989997185, తహాశీల్దారు, కపిలేశ్వరపురం - 9381145177, తహాశీల్దారు, రాయవరం - 9618006344, తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు గ్రామ, మండల, డివిజన్ స్థాయి అధికారులు ఇచ్చే సూచనలను పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పసిపిల్లలు ఉన్నవారు, శిథిలావస్థ భవనంలో నివసిస్తున్న వారు పూరి గుడిసెల్లో నివసిస్తున్న వారు, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న వారు ముందుగా సురక్షిత ప్రాంతములకు లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రములకు వెంటనే వెళ్లలని పేర్కొన్నారు .అలాగే ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో విద్యుత్ స్థంబాలు వద్ద, వృక్షాలు క్రింద మరియు నీటి ప్రవాహాలకు దూరంగా ఉంటూ సురక్షిత ప్రాంతాలలో (ఇళ్ళలో) ఉండవలెనని తెలియచేస్తూ రాబోవు మూడు రోజులు అప్రమత్తం గా ఉంటూ అత్యవసర సహాయం కొరకు పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబర్లను లేదా మీ గ్రామ పరిధిలో గల గ్రామ సచివాలయం నందు సిబ్బందిని సంప్రదించాలని ఈ కోరారు.. కాబట్టి ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొని సురక్షిత ప్రాంతాలలో ఉండాలని ఆర్డీవో అఖిల కోరారు.

# తుఫాన్ నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే ఆదుకోవాలి రైతు సంఘం నాయకులు డిమాండ్




**మార్కాపురం అక్టోబర్ 27 శ్రీ చక్ర:** మార్కాపురం తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంటలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి. గత పది రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల మార్కాపురం డివిజన్లోని అన్ని మండలాల్లో పంటలు తీవ్రంగా నష్టపోయారని,వెంటనే పంట నష్టం అంచనాలను రూపొందించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ ఈరోజు మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి రవీంద్రారెడ్డి కి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందజేయడం జరిగింది. తుఫాన్ ప్రభావంతో పత్తి పంట 100% దెబ్బతిన్నదని, మిరప పంట 60 శాతం పైగా దెబ్బతిన్నదని, మొక్కజొన్న, కంది, పొగాకు మొదలు అన్ని పంటలు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. రైతు సంఘం ప్రతినిధి బృందం డివిజన్లోని పలు మండలాల్లో దెబ్బతిన్న పంటల ను గత రెండు రోజులుగా పరిశీలించడం జరిగిందని,అన్ని రకాల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రైతులు తీవ్ర మనోవేదనలతో గురవుతున్నారు అన్నారు. గత సంవత్సరం గిట్టుబాటు ధరలు లేకపోవడంతో తీవ్రమైన అప్పులు పెరిగి పెరిగినాయని అన్నారు. ఈ సంవత్సరం అయినా అప్పులు తీరకపోతాయా!పలు రకాల పంటలు సాగు చేశారని ఈ తుఫానుప్రభావంతోరైతుకుటుంబాలు తీవ్రంగా నష్టపోయారని, వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మిరప పంటకు ఎకరానికి 50వేల రూపాయలు,పత్తి పంటకు 30 వేల రూపాయలు, పొగాకు, కంది మొక్కజొన్న పంటలకు 25వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అర్జీ అందజేసిన వారిలో రైతు సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య, రైతు సంఘం సీనియర్ నాయకులు గాలి వెంకటరామిరెడ్డి, తర్లపాడు మండల రైతు సంఘం కార్యదర్శి ఏరువా పాపిరెడ్డి, తర్లపాడు మండల కమిటీ సభ్యులు పొట్లపాటి కాశయ్య, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఏనుగుల సురేష్ కుమార్ తదితరులు అర్జీ అందజేసిన వారిలో ఉన్నారులి

# వర్గీకరణ వెనక్కు తీసుకునే వరకు మాలల పోరాటం ఆగదు.

## వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు
## జనమాల నాగయ్య వెల్లడి




**మార్కాపురం అక్టోబర్ 27 శ్రీ చక్ర:** మార్కాపురంలో ప్రెస్ క్లబ్ లో జరిగినటువంటి మాల సంఘాలు మాన ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సంఘ అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు మాట్లాడుతూ..దళితుల మీద దాడి జరిగితే ఏ ఒక్కరు కూడా స్పందించి వచ్చి పరామర్శించినటువంటి పరిస్థితి లేదు, ఇంకా దళితులు చంపితే ప్రభుత్వమే డబ్బులు ఇచ్చి ప్రోత్సహించడం దుర్మార్గం 2. దళితుల ఐక్యత దెబ్బతీసే వర్గీకరణ బిల్లుని గవర్నర్ చేత ఆమోదింపజేసి తగాదాలు పెట్టి తమాషాలు చూసేటువంటి చర్యల్ని ఖండిస్తున్నాం 3. ఎస్సీ జనాభా 20 శాతం రిజర్వేషన్ శాత పెంచాలి 4. ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలి 4. దళిత క్రైస్తవులకు రిజర్వేషన్ అమలు చేయాలి 5. వర్గీకరణ ద్వారా మాలలు తీవ్రంగా నష్టపోతున్నారు 6. నవంబర్ 8వ తేదీన రాష్ట్రంలో అన్ని జిల్లాల మాల సంఘాల నాయకులతో భవిష్యత్తు కార్యాచరణ మీద సమావేశం జరుగుతుందని ఈ యొక్క కార్యక్రమంలో నాగయ్య మాట్లాడుతూ వర్గీకరణ వెనక్కి తీసుకునే వరకు మాలలో ఉద్యమం ఆపమని తెలిపారు. కలవకూరి అబ్రహం, మంచా సాయి, గొట్టిముక్కల యోహాన్, దాసరి సునీల్ కుమార్, దార్ల సురేష్ బాబు, జనుమాల సురేష్ బాబు దమ్ము బాబిలితదితరులు పాల్గొన్నారు

# జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవడం పై అవగాహన కార్యక్రమం

## మానసిక వైద్య నిపుణులు నారాయణ, లావణ్య



**మార్కాపురం అక్టోబర్ 27 శ్రీ చక్ర:** మార్కాపురం మండల పరిధిలోని రాయవరం గ్రామం నందు గల కేజీబీవీ పాఠశాల నందు సర్వ శిక్ష అభియాన్ వారి మానసిక నిపుణులు లావణ్య ఆధ్వర్యంలో పిల్లలకు అవసరమైన అనేక విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దలతో ఎలా మెలగాలి,ఎవరైనా అపరిచితులు వల్ల కలిగే అనర్థాలను వివరించారు.. అటువంటి వ్యక్తులపై ఎలా మెలగాలి,ఎవరు మంచి వారు, చెడ్డ వారు అని గమనించుకోవాలని తెలిపారు..భవిష్యత్తు కార్యాచరణ మొదలగు వాటి గురించి వివరించడం జరిగింది. అలాగే డెట్టోల్ స్వచ్ఛ సంఘటన్ లక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్య పరంగా ఎటువంటి మెలకువలు పాటించాలి, బ్యాడ్ హబ్బిట్స్,గుడ్ హాబ్బిట్స్ గురించి వివరించడం జరిగింది.ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లలలో ఆలోచనా ధోరణి పెరుగుతుంది అని తెలిపారు..ఇక్కడ చేపట్టడం చాలా మంచి పరిణామమని కేజీబీవీ ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి హర్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పోలీసు (ఓపెన్ హౌస్) ఆయుధాల ప్రదర్శనను పరిశీలన




## పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థులు అవగాహన
## పోలీసులు నిత్యం వినియోగించే ఆయుధాల పై విద్యార్థులకు అవగాహన
## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు, అక్టోబర్ (శ్రీచక్ర):** పోలీసు విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కల్గి ఉండటం మంచిదని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ప్రతీ ఏటా అమరవీరుల పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో ఏర్పాటు చేశారు. ఈ సంధర్బంగా సోమవారం జిల్లా ఎస్పీ ఒపెన్ హౌస్ కార్యక్రమాన్ని పరిశీలించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్యంగా ప్రజల్లో పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంపొందించడం, పోలీసుల కష్టసాధ్యమైన విధులను వివరించడమే లక్ష్యంగా నిర్వహించామన్నారు. పోలీసులు తమ నిత్య జీవితంలో ఎదుర్కొనే సవాళ్లను మరియు వారు ఉపయోగించే ఆయుధాలను నేరుగా చూడగలిగే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కల్పించామన్నారు. ప్రతీ విభాగం తీరుపై అవగాహన కలిగించడం ద్వారా విద్యార్థుల్లో సమాజ సేవ పట్ల ఆసక్తి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశామన్నారు. విద్యార్థులకు ఎఆర్ సిబ్బంది ఆయుధాల వివరాలను తెలియజేస్తున్నారన్నారు. ఆయుధాల వినియోగ విధానాలు, ఎలాంటి సందర్భంలో ఎలాంటి ఆయుధం వాడవలసి ఉంటుందో, ఆ ఆయుధం ఎలా పనిచేస్తుందో సిబ్బంది తెలియజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , ఆర్ ఐలు పోతలరాజు, జావేద్ , నారాయణ, ఆర్ ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది , కర్నూలు నగరంలోని మాంటిస్సోరి స్కూల్ , శ్రీలక్ష్మీ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్ విద్యాసంస్థలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు



# నవోదయం 2.0 ద్వారా కర్నూలు జిల్లాను సారా రహిత జిల్లాగా కర్నూలు

**నాటు సారా తయారీ మానిన కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధుల కల్పన**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**





**కర్నూలు, అక్టోబర్ 27 (శ్రీచక్ర):** నవోదయం 2.0 ద్వారా కర్నూలు జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం 2.0 లో భాగంగా కర్నూలు నగరం బంగారు పేట కు చెందిన నాటు సారా తయారీని మానుకున్న కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధుల కల్పన లో భాగంగా ఆటోలను, రూ.20 లక్షల రుణాల కు సంబంధించిన మెగా చెక్ ను జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో మొత్తం 110 నాటు సారా కేంద్రాలను ఎక్సైజ్ శాఖ గుర్తించిందని, వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నాటు సారా వృత్తిని మానుకున్న కుటుంబాలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించి స్థిరమైన జీవనోపాధి కల్పించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.. కర్నూలు నగరంలోని బంగారు పేట ప్రాంతంలో నాటు సారా వృత్తిపై ఆధారపడి ఉన్న కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు. ఇందులో భాగంగా 10 మంది లబ్ధిదారులకు రూ.20 లక్షల విలువ గల ఆటో లు, చెక్ లను అందచేశామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని, గౌరవప్రదమైన జీవనోపాధి దిశగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎక్సైజ్ శ్రీదేవి, అసిస్టెంట్ కమిషనర్ హనుమంత రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణా రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్, మెప్మా పిడి జి. శ్రీనివాసులు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ శృతి, ఎల్డిఎం రామచంద్రరావు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కర్నూలు వాసుల అభిమానం మరువలేము



**దర్శకనిర్మాత శాంతికుమార్**

**కర్నూలు, అక్టోబర్ 27 (శ్రీచక్ర ):** తెలుగు సినీ పరిశ్రమ పట్ల కర్నూలు ప్రజలు చూపే అభిమానాన్ని మరువలేమని దర్శకనిర్మాత శాంతికుమార్ అన్నారు. బ్రహ్మ ఆర్ట్స్ క్రియేషన్స్ పతాకంపై 3.2.1 అనే టైటిల్ తో నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ సందర్భంగా చిత్ర యూనిట్ కర్నూలుకు విచ్చేసింది. సోమవారం స్థానిక రవీంద్ర ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిత్ర దర్శకుడు, నిర్మాత శాంతికుమార్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఎన్నో అందమైన లొకేషన్లు ఉన్నాయని, తాము నిర్మిస్తున్న చిత్ర కథకు అనుగుణంగా సినిమా చిత్రీకరణ జరుగుతోందని అన్నారు. తాము షూటింగ్ నిర్వహిస్తున్న ప్రతి చోటా ప్రజలు సహకరిస్తున్నారని, కర్నూలు ప్రజల అభిమానాన్ని మరువలేమని అన్నారు. సినిమా టైటిల్ గురించి వివరిస్తూ మూడు ముళ్ళు, రెండు మనసులు, ఒక్క జీవితం అనే జీవిత సత్యం ఆధారంగా 3.2.1 అనే టైటిల్ పెట్టామని చెప్పారు. ప్రేమ వివాహాలు, పెద్దలు కుదిర్చిన వివాహాల మధ్య రగులుతున్న భావోద్వేగాలను విశ్లేషిస్తూ హీరో, హీరోయిన్ల నడుమ ఏర్పడిన సంఘర్షణ ఎలా ఉంటుందో ఈ చిత్రంలో చూపామని శాంతి కుమార్ అన్నారు. తమ చిత్రంలోని కాలేజీ సీన్లు చిత్రీకరించడానికి రవీంద్ర ఇంజనీరింగ్ కాలేజీలో అనుమతినిచ్చిన కళాశాల చైర్మన్ మోహన్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని శాంతికుమార్ అన్నారు. ఏపీ తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ వారితో రిజిస్టర్ కాబడిన మొట్టమొదటి సినిమా తమదే కావడం తమకు గర్వకారణమని ఆయన అన్నారు. ఏపీ తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బి.కె.కరణ్ మాట్లాడుతూ తెలంగాణ విడిపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్ లో చిత్రపరిశ్రమ అభివృద్ధి కోసం తాము ప్రత్యేకంగా ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటు చేశామని అన్నారు. తమ సంస్థ చైర్మన్ , మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ సహకారంతో ఏపీలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ ప్రాంతంలో నిర్మించే సినిమాలకు తాము అన్ని విధాల సహాయ,సహకారాలు అందిస్తామని ఆయన చెప్పారు. చిత్ర హీరో మోహిత్ మాట్లాడుతూ రాయలసీమలో సినిమా షూటింగ్ జరుపుకోవడం తమకు ఇదే మొదటిసారని, అన్ని ప్రాంతాల సంస్కృతులు కర్నూలులో ఉన్నాయని అన్నారు. హీరోయిన్ లావణ్య మాట్లాడుతూ కర్నూలులో షూటింగ్ లో పాల్గొంటుంటే ఈ ప్రాంతం తమకు సొంత ప్రాంతంలా అనిపిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహ నిర్మాత రామానుజరెడ్డి, ఫిల్మ్ చాంబర్ పిఆర్వో నాగేశ్వరబాబు, చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 135 ఫిర్యాదులు**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన**

**... కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు, అక్టోబర్ 27(శ్రీచక్ర):** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సోమవారం మొత్తం 135 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని కర్నూలులో విఆర్ ఓ ఉద్యోగం ఇప్పిస్తామని గోనెగండ్లకు చెందిన విశ్వనాథ్ రూ. 4 లక్షలు తీసుకొని మోసం చేశాడని ఉద్యోగం ఇప్పించలేదు, డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని కర్నూలు, స్టాంటన్ పురం కు చెందిన రాచపూడి మనోజ్ ఫిర్యాదు చేశారు. నంద్యాలలో అగ్రి కల్చర్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఆకుల సురేంద్ర రూ. 3 లక్షల 10 వేలు తీసుకోని మోసం చేశాడని నందవరం మండలం, ముగతి గ్రామానికి చెందిన ఈడిగ భారతి ఫిర్యాదు చేశారు. డబ్బులు ఇవ్వలేదు, కానీ డబ్బులు ఇచ్చినట్లు రూ. 30 లక్షలకు ఇంటిని మార్ట్ గేజ్ డీడ్ డాక్యుమెంట్లు తయారు చేసి మోసాలకు పాల్పడుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, శరీన్ నగర్ కు చెందిన మరియమ్మ ఫిర్యాదు చేశారు. పొలంలోనికి రానివ్వకుండా దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మిగనూరు మండలం , గార్లదిన్నె గ్రామానికి చెందిన ఆనంద్ ఫిర్యాదు చేశారు. కెవి సుబ్బారెడ్డి కళాశాల %-% అశోక ఇంజనీరింగ్ కళాశాల కు ఎదురుగా రైల్వే ట్రాక్ అవతల కొందరు ఆకతాయిలు మా పొలంలో చెట్ల కింద మద్యం సేవించి తర్వాత మద్యం సేవించిన ఖాళీ సీసాలను పొలంలో అక్కడే పడేస్తూ, పొలం పనులకు వచ్చిన కూలీలను బెదిరిస్తున్నారని కల్లూరు మండలం, పెద్దటేకూరు గ్రామానికి చెందిన ఎర్రమల ఫిర్యాదు చేశారు. నా చిన్న కుమారుడు, కోడలు ఆస్తి గురించి గొడవలు పడి వృద్ధాప్యంలో నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూల్ సంజీవగాంధీ నగర్ కు చెందిన రాములమ్మ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.

# నవంబర్ 2న తితిదే ఆధ్వర్యంలో నాలుగు ఎస్సీ కాలనీలలో మంగళ కైశిక ద్వాదశి వేడుకలు



**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.**







**నంద్యాల, అక్టోబర్ 27 (శ్రీచక్ర):** కార్తిక శుద్ద ద్వాదశిని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం, పొన్నాపురం, ఎస్సీకాలనీలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం, ఆళ్ళగడ్డలోని ఆదర్శ అభ్యుదయ నగర్ కాలనీలోని శ్రీరామాలయం, కోడుమూరు మండలం, వర్కూరు గ్రామం, ఎస్సి కాలనీలోని శ్రీరామాలయం, గూడూరు మండలం, పెంచికలపాడు గ్రామం, ఎస్సీకాలనీలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం మొత్తం నాలుగు ఎస్సీ కాలనీలలోని దేవాలయాలలో కార్తిక శుద్ధ ద్వాదశిని పురస్కరించుకుని మంగళ కైశిక ద్వాదశి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. నంద్యాల పట్టణం, పొన్నాపురం, ఎస్సీ కాలనీనందు ఆ సామాజిక వర్గానికి చెందిన వారితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సత్యవంతుడు అనే మాల దాసరి తన సత్యనిష్ఠ ద్వారా శ్రీమహావిష్ణువుని ఏ విధంగా సేవించి విష్ణు పదం పొందాడో తెలుపుట కొరకు, హరిదాసులను ప్రోత్సహించుటకై తిరుమల తిరుపతి దేవస్థానములు ఉమ్మడి రాష్ట్రం అంతటా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, అందులో భాగంగానే ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తితిదే హిందూ ధర్మ ప్రచారం మండల సభ్యులు టి.వి. వీరాంజనేయరావు, అర్చకులు శేషపాములేటి, రామనరసింహులు, ఆ సామాజిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**ఎప్పటికప్పుడు పరిష్కార స్థితిని అర్జీదారుడికి తెలియజేయండి**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



**కర్నూలు, అక్టోబర్ 27 (శ్రీచక్ర):** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు అర్జీదారుడికి తెలియజేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 34 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓలు జునైద్, స్వర్ణలత, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. వచ్చిన అర్జీల్లో కొన్ని ఎఫ్సిఐ కాలనీ 1 నందు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని స్థానిక శివరంగ ప్రసాద్ విన్నవించారు. జొహరపురం స్మశాన వాటికలకు వెళ్ళే రహదారికి సిసి రహదారి మంజూరు చేయాలని మాజీ కార్పొరేటర్ తిమోజి విన్నవించారు. కల్లూరు స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు తొలగించాలని, వీధి దీపాలు మరమ్మత్తులు చేయాలని సిపిఐ పార్టీ ప్రతినిధులు శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి తదితరులు కోరారు. పెద్దపాడు రోడ్డులోని పవన్సాయి నగర్ -2 నందు సిసి రహదారి, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికులు నవీన్ కుమార్ కోరారు. రాధా రేణుక నగర్ నందు సిసి రోడ్డు నిర్మించాలని స్థానికులు శ్రావన్ కుమార్, శంకర్, తదితరులు విన్నవించారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కరించాలని ఐలు జిల్లా కమిటీ డిమాండ్.



**మార్కాపురం అక్టోబర్ 27 శ్రీ చక్ర:** మార్కాపురంలో జరిగినటువంటి ఐలు సమావేశానికి ప్రకాశం జిల్లా అధ్యక్షులు జట్టప్రోలు కృష్ణశాస్త్రి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాసిన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం న్యాయవాదులకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని,యువ గలము పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని జూనియర్ న్యాయవాదులకు శిక్షణ భృతి 5000 నుండి 10000 ఇవ్వాలని, ఆరోగ్య భీమా ఐదు లక్షల నుండి 15 లక్షలకు పెంచాలని, డెత్ బెనిఫిట్స్ నాలుగు లక్షల నుంచి 10 లక్షలుకు పెంచాలని, మహిళా న్యాయవాదులకు సపరేటు బార్ ఏర్పాటు చేయాలని, కోర్టు ప్రాంగణంలో మహిళలకు వసతులు కల్పించాలని, అర్హత కలిగిన న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, న్యాయవాదులకు రక్షణ కల్పించాలని డిమాండ్స్ పై మన సంఘం పనిచేస్తుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంఘం ట్రెజరర్ డి ఏడుకొండలు, నాయకులు ఎస్.కె మతిన్ భాష, విజయ కుమారి, కాశీశ్వర్ రావు, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు మార్కాపురం ఐలు నూతన కమిటీ ఎన్నిక. ప్రెసిడెంట్ గా షేక్ మతిన్ భాష, ఉపాధ్యక్షులుగా విజయ కుమారి, పరశురాయుని రామ్, ప్రధాన కార్యదర్శిగా ఎం కాశీశ్వర్ రావు, సహాయ కార్యదర్శులుగా జె.మధు, ఎం రమేష్ నాయక్, ట్రెజరర్ గా దేవరకొండ గీత, సభ్యులుగా కే గురు దేవి, టి అలేఖ్య లు ఎన్నికయ్యారు.

# టిడ్కో లబ్ధిదారులు పూర్తి డిడి నగదు చెల్లించాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



**కర్నూలు, అక్టోబర్ 27 (శ్రీచక్ర):** జగన్నాథ గట్టుపై ఉన్న ఎన్టీఆర్ కాలనీ టిడ్కో గృహాలకు సంబంధించి 206 మంది లబ్ధిదారులు తమ మిగిలిన డిడిని వారంలోపు చెల్లించి, ఇళ్ళను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అడ్మిన్‌తో సమావేశం నిర్వహించారు. లబ్దిదారుల వద్దకు వెళ్ళి డిడి చెల్లించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకునేలా అడ్మిన్లు చొరవ చూపాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, టిడ్కో అధికారి పెంచలయ్య, మధు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డివిజన్ స్థాయి పాఠశాల విద్యార్థుల క్రీడల పోటీలు





**డోన్, అక్టోబర్ 27 (శ్రీచక్ర):** డోన్ పట్టణం సమీపంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో సోమవారం ఘనంగా డివిజన్ స్థాయి పాఠశాల విద్యార్థుల క్రీడల పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మహాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తాయి. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచాలని తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి అని సుజాతమ్మ గారు తెలిపారు.

# అయ్యప్ప స్వాములకు భిక్షా ప్రదానం

**మాజీ ఎమ్మెల్యే కాటసాని, యువనాయకులు కాటసాని శివ**





**ఓర్వకల్, అక్టోబర్ 17 (శ్రీచక్ర):** కాల్వబుగ్గ శ్రీశ్రీ షిరిడిసాయిబాబా మందిరంలో అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేసిన బిక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, యువనాయకులు కాటసాని శివ నరసింహారెడ్డి హాజరై ప్రారంభించారు. సోమవారం ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ గ్రామంలో శ్రీశ్రీ షిరిడిసాయిబాబా మందిరంలో హైదారాబాద్ నుంచి శబరిమలకు కాలినడకన వెళ్ళే అయ్యప్ప స్వాములకు మణిదీప్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి ,నితిన్ రెడ్డి బిక్షను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, యువనాయకుడు కాటసాని శివ నరసింహారెడ్డి పాల్గొని అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# అర్జీ దారులను పదే పదే తిప్పించుకోవద్దు

**గడువు లోపు నాణ్యతతో అర్జీలను పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**





**కర్నూలు, అక్టోబర్ 27 (శ్రీచక్ర):** అర్జీ దారులను పదే పదే తిప్పించుకోవద్దని, గడువు లోపు నాణ్యతతో అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు లాగిన్ ఓపెన్ చేసి, అర్జీకి సంబంధించిన అర్జీ దారుతో ఓపిగ్గా మాట్లాడి, వివరాలు తెలుసుకొని పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు.. అర్జీకి సంబంధించి సరైన విధంగా, అర్థమయ్యేలా పూర్తి వివరాలతో ఎండార్స్మెంట్ తయారుచేసి అర్జీదారునికి వాట్సప్ లో పంపించి, ఫోన్ చేసి చెప్పాలని సూచించారు.. రీఓపెన్, గడువు దాటిన తర్వాత పరిష్కారం ఉండకూడదన్నారు.. పరిష్కరించలేని సమస్యలయితే అర్జీదారునికి వివరించి చెప్పాలన్నారు. ఆడిట్ ప్రక్రియ వంద శాతం చేయాలని, సీఎం వో అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు అనూరాధ, కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శివజీవైక్య మఠంలో మొదలైన శివపంచాక్షరీ నామ, భాగవత భగవద్గీత సప్తాహ కార్యక్రమం




**కల్లూరు, అక్టోబర్ 27 (శ్రీచక్ర):** కర్నూలు జిల్లా పెద్దటేకూరు గ్రామ సమీపంలో వెలసిన శ్రీ రుక్మిణీ పాండురంగ స్వామి ఆలయం మరియు శివ జీవక్య మఠంలో కార్తీక మొదటి సోమవారం నాటి నుండి నవంబర్ మూడో తేదీ వరకు ఓం నమశ్శివాయ అనే శివ పంచాక్షరి నామ జప సప్తాహము మరియు భాగవత పారాయణ సప్తాహము మరియు భగవద్గీత పారాయణ నిరంతరాయంగా ఏడు రోజులపాటు ఒక్క క్షణం కూడా విరమించకుండా జరుగుతుందని శివజీవైక్య మఠాధిపతి ఎల్లప్ప స్వామి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా ధ్వజారోహణ, గణపతి పూజతో వేదమంత్రాలతో ప్రారంభించారు. శివ జీవైక్యమటంలోని శివాలయంలో స్ఫటిక శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి శివ జీవైక్యమఠ గురువులను పూజించి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు నేటి నుండి ఏడు రోజులు నిరంతరాయంగా శివ పంచాక్షరి మంత్రము, మరియు భాగవతము భగవద్గీత పారాయణము ఏడు రోజులపాటు నిరంతరంగ సాగుతుందని ఈ సప్తాహము 30వ సారి అని విశ్వశాంతి కోసం రైతులందరూ బాగుండాలని, భారతదేశం అన్ని రంగాల్లో మహోన్నతంగా అభివృద్ధి చెందాలని, సనాతన ధర్మం వర్ధిల్లాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు,ఈ కార్యక్రమంలో పాల్గొని మీకు మీ కుటుంబాలకు సుఖసంతోషాలను పొందుకోవచ్చని శివ జీవైక్య మఠాధిపతి ఎల్లప్ప స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన భక్తులు మరియు కార్యనిర్వాహకులు బలిజ శ్రీరాములు, వైద్యం రామనాయుడు, జ్ఞానేశ్వర్ స్వామి, డోన్ రామకృష్ణ హరి సింహ నాయుడు, జయ రాము ,వెంగళ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పేటీఎంలో భారీ లేఆఫ్స్, 6300 మంది ఉద్యోగులను ఇంటికి సాగనంపుతున్న 97 కమ్యూనికేషన్, ఆర్థిక మాంద్య భయాలే కారణం




పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపుల ద్వారా గణనీయమైన వ్యయ సామర్థ్యాలను సాధించాలనే కంపెనీ ప్రణాళికలపై సూచన చేశారు.నాల్గవ త్రైమాసికంలో కంపెనీ నికర నష్టం రూ. 550 కోట్లకు ప్రతిస్పందనగా ఈ వ్యూహాత్మక చర్య తీసుకోబడింది. తొలగింపుల యొక్క ప్రత్యేకతలు, ప్రభావితం చేయబడిన ఉద్యోగుల సంఖ్య, సమయంతో సహా, బహిర్గతం చేయనప్పటికీ, కంపెనీ యొక్క భవిష్యత్తు ప్రణాళికలు ఖర్చును ఆదా చేయడానికి, కోర్-బిజినెస్‌పై దృష్టి పెట్టడానికి దాని దృఢత్వాన్ని ప్రదర్శిస్తాయి.బిజినెస్ స్టాండర్డ్ నివేదిక ప్రకారం , -మాతృ సంస్థ %ాఅవ%97 కమ్యూనికేషన్ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 15-20 మందిని తొలగిస్తుంది. తొలగింపులు మొత్తం శ్రామిక శక్తి నుండి 5,000 నుండి 6,300 మంది ఉద్యోగులను తగ్గించగలవని నివేదిక పేర్కొంది. 23 సమయంలో కంపెనీకి దాదాపు 32,798 మంది సగటు ఉద్యోగులు పేరోల్‌లో ఉన్నారని పేర్కొంది. వీరిలో 29,503 మంది చురుకుగా నిమగ్నమై ఉన్నారు. ఈ ఉద్యోగుల సగటు జీతాలు రూ.7,87,000గా నమోదైందని నివేదిక మరింత హైలైట్ చేసింది.ఎయిర్ ఇండియా కొత్త సీఎఫ్ఓగా సంజయ్ శర్మ, అధికారికంగా ప్రకటించిన టాటా సన్స్, వచ్చే నెలలో రిటైర్మెంట్ అవుతున్న వినోద్ హేజ్మాదీ24లో ఉద్యోగుల వ్యయం రూ. 10,60,000కు పెరిగిందని, వ్యయం ఏడాది ప్రాతిపదికన 34% పెరిగి రూ.3,124 కోట్లకు చేరుకుందని నివేదిక పేర్కొంది. పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపులను అమలు చేయడం ద్వారా ఏటా రూ.400-500 కోట్లను ఆదా చేసేందుకు కంపెనీ ప్రణాళికను ప్రకటించారు. టెక్నాలజీ, మర్చంట్ సేల్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాలలో పెట్టుబడులు పెట్టడం వల్ల ఇటీవలి సంవత్సరాలలో ఉద్యోగుల ఖర్చులు పెరిగాయని తెలిపింది. ఈ నేపథ్యంలో %ఖుఛ్ఎ% భవిష్యత్తులో ఉద్యోగుల తొలగింపులను ప్రకటించి, నిర్ణయం వల్ల ప్రభావితమయ్యే ఉద్యోగుల సంఖ్యను తెలియజేస్తుందని భావిస్తున్నారు.

# 23 వేల స్థాయికి నిఫ్టీ




ముంబై, మే 24: రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న స్టాక్ మార్కెట్లకు బ్రేక్ పడింది. ఎఫ్ఎంసీజీ, ఐటీ, హెల్త్‌కేర్ రంగ సూచీల్లో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో ప్రారంభంలో భారీగా లాభపడిన సూచీలు చివర్లో నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ట్రేడవడం సెంటిమెంట్‌ను నీరుగార్చింది. చమురు ధరలు నిలకడగా ఉండటంతో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులు కుమ్మరించడంతో భారీ నష్టాలను నియంత్రించగలిగాయి.ఇంట్రాడేలో 200 పాయింట్లకు పైగా ర్యాలీ జరిపిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 7.65 పాయింట్లు కోల్పోయి 75,410.39 వద్ద ముగిసింది. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ తొలిసారిగా 23 వేల పాయింట్లను అధిగమించింది. ఒక దశలో 58.75 పాయింట్లు అందుకొని 23,026.40 రికార్డు స్థాయికి చేరుకున్న సూచీ చివరకు స్వల్పంగా 10.55 పాయింట్లు నష్టపోయి 22,957.10 వద్ద ముగిసింది.ఈవారంలో బీఎస్ఈ సెన్సెక్స్ 1,404.45 పాయింట్లు లేదా 1.89 శాతం, ఎన్ఎస్ఈ నిఫ్టీ 455.10 పాయింట్లు లేదా 2 శాతం బలపడ్డాయి.దీంతో బీఎస్ఈలో లిస్టయిన కంపెనీల విలువ రూ.4,19,99,274.85 కోట్లు(5.05 ట్రిలియన్ డాలర్లు), ఎన్ఎస్ఈలో లిస్టయిన సంస్థల విలువ రూ.416 లక్షల కోట్లు(5.01 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది.టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటీసీ షేర్లు నష్టపోయాయి.మరోవైపు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, లార్సెన్ అండ్ టుబ్రో, ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లకు మద్దతు లభించింది.అదానీ పోర్ట్స్ ఇన్‌విప్రో అవుట్‌గౌతమ్ అదానీ గ్రూపునకు చెందిన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్(ఏపీసెజ్)..బీఎస్ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్‌లోకి అడుగుపెట్టబోతున్నది. వచ్చే నెల 24 నుంచి దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన విప్రో స్థానాన్ని ఏపీసెజ్ భర్తీచేయనున్నది. అలాగే టాటా గ్రూపునకు చెందిన ట్రెంట్ లిమిటెడ్ సెన్సెక్స్ 50లోకి ప్రవేశించింది. ఈ ఇండెక్స్ నుంచి దివీస్ ల్యాబ్ వైదొలిగింది.

## సింగపూర్‌లో మళ్లీ కొవిడ్ వేవ్.. వారంలోనే 26వేల మందికి వైరస్!



సింగపూర్‌లో కొవిడ్-19 కొత్త వేవ్ కోరలు చాచింది. వారం రోజుల్లోనే 26 వేల మంది వైరస్ బారిన పడ్డారు. ఈ నెల 5 నుంచి 11వ తేదీ మధ్య 25,900 కొత్త కేసులు నమోదైనట్టు వైద్యారోగ్యమంత్రి కుంగ్ తెలిపారు. ప్రజలు మళ్లీ మాస్కులు ధరించాలని, కేపీ.2 వేరియంట్ వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దవాఖానలు పడకల సామర్థ్యాన్ని మెరు

## సాఫ్ట్‌వేర్‌లో ఏఐ నిపుణులకు ఫుల్ డిమాండ్..



రోజురోజుకు టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వేగంగా పెరుగుతున్నది. దీంతో సాఫ్ట్ వేర్ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు కూడా ఈ టెక్నాలజీని నేర్చుకోవాల్సిన పరిస్థితి వస్తోంది.గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటా వంటి గ్లోబల్ టెక్, సాఫ్ట్ వేర్ కంపెనీలు సైతం కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యం గల ఇంజినీర్లను తీసుకోవడానికే ఆసక్తి చూపుతున్నాయి. ఈ టెక్నాలజీలో ప్రావీణ్యం గల వారికి అధిక వేతనాలు చెల్లిస్తున్నాయి. సాధారణ ఇంజినీర్ల కంటే ఏఐ నిపుణులకు 50 శాతం అధిక వేతనం చెల్లిస్తున్నాయని ఐటీ ఉద్యోగుల వేతనాలను ఎప్పటికప్పుడు విశ్లేషించే ప్లాట్ ఫామ్ 'లెవెల్స్.ఎఫ్‌వైఐ' తాజాగా విడుదల చేసిన నివేదికలో తేలింది.గత నెలాఖరు నాటికి అమెరికాలో ఏఐ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల వేతనం సరాసరి మూడు లక్షల డాలర్లు. అంటే మన కరెన్సీలో రూ.2,49,31,650 అన్న మాట. సాధారణ ఇంజినీర్లతో పోలిస్తే ఏఐ ఇంజినీర్లు లక్ష డాలర్ల అధిక వేతనం అందుకుంటున్నారని ఈ నివేదిక వెల్లడించింది. రెండేండ్ల క్రితం అంటే 2022లో ఏఐ నిపుణులు, సాధారణ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల మధ్య వేతనంలో వ్యత్యాసం 30 శాతం ఉంటే, ఇప్పుడది 50 శాతానికి చేరుకున్నది.గుపరుచుకోవాలన్నారు.వచ్చే రెండు నుంచి నాలుగు వారాల్లో కొవిడ్ కేసులు గరిష్ఠస్థాయిలో పెరుగుతాయని, జూన్ మధ్య వరకు కేసులు అత్యధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు. ఏప్రిల్ చివరివారంలో 13,700 కేసులు నమోదైనట్టు వివరించారు.

## ఉక్రెయిన్ సరిహద్దులపై విరుచుకుపడుతున్న రష్యా



ఉక్రెయిన్ ఈశాన్యంలో ఉన్న ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా తీవ్రస్థాయిలో దాడులు చేస్తోంది. శుక్రవారం జరిగిన దాడుల్లో రైలు పట్టాలు, రైల్వే ఆస్తులు దెబ్బతిన్నాయి.దీంతో ఆ ప్రాంతంలోని చిన్నారులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రష్యా దాడుల్లో భవనాలు కూడా దెబ్బతిన్నట్లు చెప్పారు. ఈ నెల 10 నుంచి ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా విరుచుకుపడుతోంది. నాటి నుంచి 11 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.వచ్చే 60 రోజుల్లో అనాథలు, ఒంటరి పిల్లలను తప్పనిసరిగా అక్కడి నుంచి తరలించాలని ప్రాంతీయ గవర్నర్ ఒలెహ్ సినేహుబో వివరించారు. ఇదే సమయంలో ఉక్రెయిన్‌లోని ఇతర ప్రాంతాల్లోనూ రష్యా దళాలు దాడులు చేస్తున్నాయి. ఇవన్నీ ఒక వ్యూహం ప్రకారం సమన్వయంతో సాగుతున్నట్లు విశ్లేషిస్తున్నారు. రెండేళ్లుగా సాగుతున్న యుద్ధంతో కుదేలైన ఉక్రెయిన్‌కు ఇది శరాఘాతంగా మారింది.ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న ఉక్రెయిన్ సైన్యానికి తాజాగా రైల్వే నెట్‌వర్క్ ధ్వంసంతో మరిన్ని కష్టాలు వచ్చిపడ్డాయి. రష్యా దాడులను ఎదుర్కోవడానికి అవసరమైన గగనతల రక్షణ వ్యవస్థలు పశ్చిమ దేశాల నుంచి అందకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. రష్యా భూభాగాన్ని లక్ష్యంగా చేసుకోగల దీర్ఘశ్రేణి అస్త్రాలను ఇవ్వడానికి ఆ దేశాలు ఇష్టపడటంలేదు. దీంతో ఉక్రెయిన్ సరిహద్దులపై పుతిన్ సేన విరుచుకుపడుతోంది. ఈ ఆయుధాల లోటే ఖర్కీవ్‌పై దాడులకు కారణమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. గురువారం రష్యా క్షిపణి ఒకటి ఒక ప్రింటింగ్ కంపెనీపై పడిందని, ఫలితంగా 50వేల పుస్తకాలు దగ్ధమయ్యాయని ఆయన చెప్పారు.

# జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి



**కర్నూలు,అక్టోబర్ 27 (శ్రీచక్ర):** జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకొని వారికి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ. సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం నైపుణ్యం అభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఉద్యోగ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలో భాగంగా వివిధ రకాలైన 14 ప్రైవేటు కంపెనీలలో ఉన్న 750 ఖాళీలను భర్తీ నిమిత్తం శ్రీ సాయి కృష్ణ డిగ్రీ కళాశాల, రామచంద్రనగర్, %చీజజ% క్యాంటెన్ దగ్గర కర్నూలు లో14 వివిధ రకాల ప్రైవేటు కంపెనీలలో ఉన్న 750 ఖాళీలను భర్తీ కొరకు అక్టోబర్ 30వ తేదిన జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది, ఉ.9:30 గం.ల నుండి సా.4గం.ల వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. సదరు జాబ్ మేళా లో పాల్గొనాలనుకునే యువతీ, యువకులు 18 సం.ల నుండి 35 సం.ల లోపు ఉండడంతో పాటు పదవ తరగతి నుండి డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా,బిటెక్, పిజి చదివిన వారు జాబ్ మేళాలో పాల్గొని ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు. అందుకు గాను ముందుగా %చ్ఘుజూబఅఘఎ.ఖజూ.స్త్రశీజ.అఅ/ బంవతీ తీవస్త్రఅర్‌తీఘ-"అశీఅ% లింక్ లో సదరు వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. జిల్లా ఉపాధి అధికారిణి దీప్తి గారుమాట్లాడుతూ జాబ్ మేళాను యువత పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. జాబ్ మేళాలకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న 9676141731, 7993477317,8886319997 నంబర్లకు సంప్రదించగలరని తెలిపారు. కార్యక్రమంలో %ణ=ా% వెంకట నారాయణమ్మ, జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి, నైపుణ్య అభివృద్ధి శిక్షణా అధికారి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు (ఓపెన్ హౌస్) ఆయుధాల ప్రదర్శనను పరిశీలన

పోలీసులు వినియోగించే ఆయుధాలు,

సాధనాల పట్ల విద్యార్థులు అవగాహన

పోలీసులు నిత్యం వినియోగించే ఆయుధాల

పై విద్యార్థులకు అవగాహన

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





**కర్నూలు, అక్టోబర్ (శ్రీచక్ర):** పోలీసు విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కల్గి ఉండటం మంచిదని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ప్రతీ ఏటా అమరవీరుల పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని పరిశీలించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్యంగా ప్రజల్లో పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంపొందించడం, పోలీసుల కష్టసాధ్యమైన విధులను వివరించడమే లక్ష్యంగా నిర్వహించామన్నారు. పోలీసులు తమ నిత్య జీవితంలో ఎదుర్కొనే సవాళ్లను మరియు వారు ఉపయోగించే ఆయుధాలను నేరుగా చూడగలిగే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కల్పించామన్నారు. ప్రతీ విభాగం తీరుపై అవగాహన కలిగించడం ద్వారా విద్యార్థుల్లో సమాజ సేవ పట్ల ఆసక్తి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశామన్నారు. విద్యార్థులకు ఎఆర్ సిబ్బంది ఆయుధాల వివరాలను తెలియజేస్తున్నారన్నారు. ఆయుధాల వినియోగ విధానాలు, ఎలాంటి సందర్భంలో ఎలాంటి ఆయుధం వాడవలసి ఉంటుందో, ఆ ఆయుధం ఎలా పనిచేస్తుందో సిబ్బంది తెలియజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , ఆర్ ఐలు పోతలరాజు, జావేద్ , నారాయణ, ఆర్ ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది , కర్నూలు నగరంలోని మాంటిస్సోరి స్కూల్ , శ్రీలక్ష్మీ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్ విద్యాసంస్థలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు

# మెంథా తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు చర్యలు



ప్రజలను అప్రమత్తం చేస్తున్న తహసీల్దార్ కే.జే జే రావు





**కోట అక్టోబర్ 27 (శ్రీచక్ర):** ప్రస్తుతం బంగాళాఖాతంలో దూసుకొస్తున్న మెంథా తుఫాన్ నేపథ్యంలో సోమవారం అలాగే స్థానిక అధికార బృందంతో కలిసి మండల ప్రత్యేక అధికారి కోట తహసీల్దార్ కే. జే జే రావు తో సైక్లోన్ ప్రత్యేక అధికారి,ఇరిగేషన్ డి ఈ ఈ చంద్రశేఖర్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించి అందరకి సైక్లోన్ పై తగు సూచనలు ఇవ్వడం జరిగింది.దీనితో సుడిగాలి పర్యటనలో భాగంగా పునరావాస కేంద్రాలను,స్థలం ఏరియాలు కొత్తపట్నం,దైవాలదిబ్బ లాంటి తీర గ్రామాలను క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పలు చోట్ల పూరి గుడిసెలు,తాత్కాలిక షెడ్లలో నివసించే వారిని పునరావాస కేంద్రాల్లో తల దాచుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.దీనిపై సైక్లోన్ స్పెషలిస్ట్ ఆఫీసర్ ఇరిగేషన్ డి ఈ చంద్రశేఖర్,స్థానిక తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు విలేకరులతో మాట్లాడుతూ తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు మండల యంత్రాంగం అప్రమత్తంగా ఉందని తెలిపారు.ఇప్పటికే మండల పరిధిలోని బీసీ గురుకుల పాఠశాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి వసతులతో అందుబాటులో ఉంచామన్నారు. ముందుగానే ఇబ్బందికరంగా ఉండే ప్రజలు పునరావృత కేంద్రాలు వద్దకి చేరుకోవాలని సూచించినట్లు తెలిపారు.విపత్కర పరిస్థితులలో ప్రజలు కూడా అధికారుల సూచనలను తప్పక పాటించాలని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలన్నారు. అనవసర ప్రయాణాలు మానుకోవాలని తెలిపారు.చెట్ల క్రింద,బహిరంగ ప్రదేశాలలో పశువులను ఉంచవద్దని సురక్షిత ప్రదేశాలలో ఉంచాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న బిల్డింగులు, ఇళ్లను మూడు రోజులపాటు ఖాళీ చేసి పునరావాస కేంద్రాలకు చేరుకోవాలన్నారు.ఇప్పటికే గ్రామాలలో సచివాలయం సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు.అత్యవసర పరిస్థితులలో సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక బృందాలు అందుబాటులో ఉన్నాయని,మండల కేంద్రంలో బీసీ బాలుర హాస్టల్ ను పరిశీలించి వార్డెన్ కు పలు సలహాలు, సూచనలు అందజేశారు. ముమ్మరంగా రెవెన్యూ,పోలీసులు, ఎంపీడీవో బృందం అందరూ గ్రామస్తులను అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో సైక్లోన్ ప్రత్యేక అధికారి ఇరిగేషన్ డిఈఈ చంద్రశేఖర్,కోట తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు,ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్,ఎస్సై పవన్ కుమార్,మండల సర్వేయర్ గోపిరెడ్డి,పలు శాఖాధికారులు ఉన్నారు.

## హసన్ బాధ లో కార్తీక సోమవారం ప్రత్యేక పూజలు.




**రామచంద్రపురం, అక్టోబర్ 27( శ్రీచక్ర):** కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి ఆలయంలో ఉండి వీరబ్రహ్మశర్మ బ్రహ్మత్వంలో హసన్ బాద గ్రామస్థులు సుధాకర్ రెడ్డి దంపతులు యజమానులుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి దంపతులు సౌజన్యంతో భారీ అన్న సమారాధన నిర్వహించారు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, గ్రామ పెద్దలు చింతపల్లి వీరభద్రరావు, పి.ఏ.సి.ఎస్.డైరెక్టర్ చోడిశెట్టి వీరభద్రరావు,గ్రామస్థులు తదితరులు అన్నదాత సుధాకర్ రెడ్డి బ్రదర్స్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలను కాపాడుకుందాం..వైసిపి



**పెద్దకడబూరు, అక్టోబర్ 27, ( శ్రీ చక్ర) :** ప్రభుత్వ వైద్య కళాశాలలను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వైసిపి రాష్ట్ర కార్యనిర్వాహక మండల కమిటీ సభ్యులు పురుషోత్తం రెడ్డి అన్నారు. మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిపిపి విధానం ద్వారా పేదలకు ఉచిత వైద్య విద్యను, ప్రజలకు ఉచిత వైద్యను కూటమి ప్రభుత్వం దూరం చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంకు గ్రామస్థల నుండి విశేష స్పందన లభించిందని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దస్తగిరి, మండల కార్యదర్శి పెద్ద దస్తగిరి, పరస్వామి, రంగస్వామి, రాజు,హనుమంతు, భీమన్న, ఆర్టిఐ మండల అధ్యక్షులు ఖాజా వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## గవిగట్టు, బాపులదొడ్డి గ్రామాల్లో భారీ వర్షం



**పెద్దకడబూరు, అక్టోబర్ 27, ( శ్రీ చక్ర) :** పెద్దకడబూరు మండల పరిధిలోని గవిగట్టు,బాపుల దొడ్డి,ముచ్చిగిరి, మేక దోనా తదితర గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. సోమవారం మధ్యాహ్నం అధిక వర్షం కురవడం వల్ల ఆయా గ్రామాల ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. దీంతో ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదేవిధంగా పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా కూటం ప్రభుత్వం రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని నష్టపరిహారం చెల్లించాలని ఆయా గ్రామాల రైతులు పేర్కొన్నారు.

## రామచంద్రపురం డివిజన్లో విద్యుత్ శాఖ అప్రమత్తం.

247 కాంట్రాక్టర్ లేబర్ 325 మంది డిపార్ట్మెంట్ సిబ్బంది.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రత్నాలరావు.



**రామచంద్రపురం, అక్టోబర్ 27 (శ్రీచక్ర):** మొంథా తుఫాన్ దృశ్యా రామచంద్రపురం డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరా విషయంలో అప్రమత్తంగా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉన్నట్లు రామచంద్రపురం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రత్నాలరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం విషయానికి ప్రగటంలో పేర్కొన్నారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ రామచంద్రపురం డివిజన్ డివిజన్లో కాంట్రాక్టర్ లేబర్ బయట నుండి 247 మంది తోపాటు డిపార్ట్మెంట్ స్టాఫ్ 325 మంది తుఫాన్ దృశ్యా ఏవిధమైన అసౌకర్యాలు కలగకుండా సిద్ధం చేసినట్లు తెలిపారు.నోడల్ ఆఫీసర్ వి. వెంకట కిషోర్, జిఎం వి. లక్ష్మణరావు ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కార్పొరేట్ ఆఫీస్ విశాఖపట్నం , రామదూత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. రత్నాలరావు, ఎస్.శ్రీనివాస్ ,సిహెచ్ .శ్రీధర్ డిప్యూటీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రమణ తదితర సిబ్బంది అప్రమత్తంగా ఉన్నాయన్నారు.

# శారీరక, మానసిక ఆరోగ్యం కోసం రోజూ 30 నిముషాలు ఓం పఠించి చూడండి..



హిందూ ధర్మంలో ఓం శబ్దానికి ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంది. "ఓం" అనేది ఆది శబ్దంగా పరిగణించబడుతుంది. ధ్యానం లేదా యోగా సెషన్లలో ఓం ను పఠించడం వల్ల శారీరక, ఆధ్యాత్మిక శక్తిని పెంచుతుంది. అంతేకాదు ఏకాగ్రతను పెంపొందించడంతో పాటు దైవంతో సంబంధాన్ని సులభతరం చేయడంలో సహాయపడుతుంది. అయితే రోజూ 30 సార్లు ఓం అని పఠిస్తే కలిగే అద్భుతమైన లాభాలు అనేకం. ఓం శబ్దానికి హిందూ ధర్మంలో విశిష్ట స్థానం ఉంది. ఓం చిహ్నం త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణువు, శివుడితో ముడిపడి ఉంటుంది. "ఓం" ప్రతి భాగం త్రిమూర్తులోని విభిన్న కోణానికి అనుగుణంగా ఉంటుంది.

**విధ్వంసకారుడు, పరివర్తనకర్త అయిన శివుడిని సూచిస్తుంది.**

అటువంటి ఓంకార శబ్దంతో అధ్యత్మికంగానే కాదు శారీరకంగా కూడా అనేక ప్రయోజనాలు ఇస్తుందని ఓ బాలిక నిరూపించింది. ఓం శారీరక మానసిక అలసట దూరమవుతుందని పద్నాలుగేళ్ల బాలిక పశ్చిమ్ బెంగాల్ ప్రభుత్వం నిర్వహించిన సైన్ ప్రదర్శనలో ప్రయోగాత్మకంగా నిరూపించింది. ఆ బాలిక నిరూపించిన విధానం శాస్త్రవేత్తలను కూడా ఆకట్టుకుంది. కోల్‌కతాలోని అడమ్స్ వరల్డ్ స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న అన్వేష రాయ్ అనే బాలిక ఓం శబ్దం వినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయని ప్రయోగాత్మకంగా నిరూపించింది. ఇందు కోసం ఆ బాలిక 17 మంది యువతీ, యువకులను ఎంచుకుని వారికి ప్రశాంత వాతావరణంలో ఓంకారాన్ని 30 నిమిషాల పాటు వినిపించింది. తర్వాత వారి శరీరంలోని ఆక్సిజన్, కార్బన్ డయాక్సైడ్ శాతాన్ని లెక్కించింది. ఓం శబ్దంతో విన్న తర్వాత ఆ యువతీ యువకుల శరీరంలో ఆక్సిజన్ పరిమాణం పెరిగి, కార్బన్ డయాక్సడ్ శాతం తగ్గడం గమనించింది. అంతేకాదు రక్తంలో ఆక్సిజన్ శాతం పెరిగి, కార్బన్‌డైయాక్సైడ్, లాక్టిక్ యాసిడ్ నిల్వలు తగ్గి.. అలసట దూరం అవుతుందని నిరూపించింది. అసలు ఓం శబ్ధంకి ఉన్న శక్తిని గురించి ఆలోచన తెలుసుకోవాలనే ఆసక్తిని అన్వేష ఉత్తరాఖండ్‌లో చార్ ధామ్ యాత్ర సమయంలో వచ్చినట్లు తెలుస్తోంది. అన్వేష బగేశ్వర్ నుంచి 68 కి.మీ. దూరంలో ఉన్న కేదారీనాథ్‌కు కొంతమంది పూజారులు రోజూ కాలినడకన రోజూ నీటిని తీసుకెళ్తున్నారు. ఈ సమయంలో పుజరుల్లో ఎటువంటి ఆయాసం, అలసట కనిపించడం లేదని గుర్తించింది. ఎలా ఇలా అంటూ ఆశ్చర్యంగా ఆ పూజారులను అబ్జర్వ్ చేసింది. అప్పుడు పూజారులు నీటిని తీసుకుని వెళ్తూ.. ఓం కారాన్ని జపిస్తూ వెళ్తున్న విషయాన్నీ గుర్తించింది. ఓం శబ్దమే వారికి శారీరక మానసిక శక్తిని ఇస్తుందని భావించి ఓంకారంపై ప్రయోగాన్ని చేయాలని భావించింది. ఓం శబ్దం ద్వారా శరీరంలో 430 హెర్ట్జ్‌ల పౌనః పున్యాలను వెలువడుతున్నట్లు గుర్తించింది. ఈ విషయాన్నీ నిర్ధారించుకోవడానికి వివిధ ల్యాబొరేటరీల్లో ఐదు ప్రయోగాలను నిర్వహించింది.

**30 నిమిషాలు ఓం జపిస్తే ఏమవుతుంది?**

"ఓం" అని 30 నిమిషాలు ఎక్కువసేపు జపించడం వల్ల మనస్సు, శరీరం, ఆత్మపై తీవ్ర ప్రభావాలు ఉంటాయి. ఈ శబ్దం లయబద్ధంగా పునరావృతం చేయడం ధ్యాన స్థితిని ప్రేరేపిస్తుంది. విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. "ఓం" కంపనాలు స్వర తంతువుల ద్వారా, శరీరంలో ప్రతిధ్వనిస్తాయి కనుక ఓం కార నాదం నాడీ వ్యవస్థను సానుకూలంగా ప్రభావితం చేస్తుందని, మనస్సును ప్రశాంతపరుస్తుందని, మానసిక స్పష్టతను పెంచుతుందని నమ్మకం. ధ్యానం మనిషిని ట్రాన్స్‌లోకి వెళ్ళేలా చేస్తుంది. దీంతో అంతర్గత శాంతి, ఆధ్యాత్మిక సంబంధాన్ని సులభతరం చేస్తుంది ఓంకారం నుంచి వెలువడే ప్రత్యేక పౌనఃపున్యం కలిగి శబ్దాలు శరీరంలోని న్యూరోట్రాన్స్‌మిటర్స్‌తోపాటు హార్మోన్ల (సెరోటినిన్, డోపమైన్) స్థాయిని పెంచుతాయి. ఈ ప్రక్రియకు రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు పెరగడమే కారణమని అన్వేష రాయ్ తెలియజేసింది.

**మరిన్ని ఆధ్యాత్మిక వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..**

నోట్ : ఈ వార్తలలో ఇవ్వబడిన సమాచారం మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు.. పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.. వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పాఠకులు గమనించాలి. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు

# పీనట్ బటర్ లేదా బాదం బటర్ వీటిలో ఏది ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుంది

ఫిట్‌నెస్ కోసం తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఇందులో వేరుశెనగ వెన్న , బాదం వెన్నకు చాలా ప్రాముఖ్యత ఇస్తారు. రెండిటిలో పోషకాలు సమృద్ధిగా, కేలరీలు తక్కువగా ఉంటాయి. అయితే ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి ప్రయోజనం అనేది తెలుసుకుని ఎంచుకోవడం సరైనది. వేరుశెనగ వెన్న ఎక్కువ ప్రయోజనకరమా లేదా బాదం వెన్న అనేది ఈ రోజు తెలుసుకుందాం. ప్రస్తుతం అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా చాలా మంది ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఫిట్‌నెస్ కోసం వ్యాయామంతో పాటు తినే ఆహారంపై పూర్తి శ్రద్ధ వహిస్తారు. తినే ఆహారంలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు వంటి ముఖ్యమైన పోషకాలు ఉండేలా చూసుకుంటారు. ఈ సందర్భంలో వేరుశెనగ వెన్న , బాదం వెన్న చాలా ఇష్టపడతాయి. ఈ రెండు వెన్నలు వ్యాయామం చేసే వ్యక్తుల ఆహారంలో ముఖ్యమైన భాగం. పీనట్ బటర్ లేదా బాదం బటర్ లో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. ఏది ఎంచుకోవడం మంచిది అనే ప్రశ్న తలెత్తుతుంది. రెండు వెన్నలలో పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ రెండింటి పోషకాలు భిన్నంగా ఉంటాయి. వేరుశెనగ వెన్నలో ఎక్కువ మొత్తంలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్నాయి. అయితే బాదం వెన్నలో ఎక్కువ విటమిన్ %జు% ఉంటుంది. కనుక మీరు పీనట్ బటర్ లేదా బాదం బటర్ లో ఏది ఎంచుకోవాలా అని గందరగోళంగా ఉంటే. ఈ రోజు వేరుశెనగ , బాదం వెన్నలలో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో తెలుసుకుందాం..



**పీనట్ బటర్, బాదం బటర్ న్యూట్రిషన్**

వేరుశెనగ వెన్న, బాదం వెన్న రెండిటిలోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. వేరుశెనగ వెన్నలో ప్రోటీన్‌తో పాటు ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్ మెగ్నీషియం, ఫోలేట్, భాస్వరం ఉంటాయి. బాదం వెన్నలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు (మంచి కొవ్వులు), ఫైబర్, కాల్షియం, ఐరన్, పొటాషియం కూడా సమృద్ధిగా ఉంటుంది.

**ఇంట్లో ఫ్రిడ్జ్ ని ఈ దిశలో పెట్టారా.. కష్టాలకు వెల్కం చెప్పినట్లే**

**దేనిలో ఎక్కువ ప్రోటీన్ ఉంటుందంటే**

ఫిట్‌నెస్ ప్రియులకు ప్రోటీన్ చాలా ముఖ్యమైన పోషకాహారం. అలాంటి సందర్భంలో పీనట్ బటర్ లేదా బాదం బటర్ ను ఎంచుకుంటారు. అయితే ఈ రెండింటిలోని ప్రోటీన్ కంటెంట్ తెలుసుకోవాలనుకుంటే.. ఒక చెంచా వేరుశెనగ వెన్నలో 4 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. అయితే 1 చెంచా బాదం వెన్నలో 3 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. అలాంటి సందర్భంలో కండరాలను నిర్మించేవారికి వేరుశెనగ వెన్న ప్రోటీన్ మంచి మూలం.

**పీనట్ బటర్, బాదం బటర్ లో ఆరోగ్య ప్రయోజనాలు**

వేరుశెనగ వెన్న ప్రోటీన్ మంచి మూలం. అటువంటి పరిస్థితిలో ఇది శాఖాహారులకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి (మోనోశాచురేటెడ్ కొవ్వు) మంచిది. ఇది చౌకైన , సులభంగా లభించే వెన్న కూడా. మరోవైపు బాదం వెన్న విటమిన్ %జు% మంచి మూలం. ఇది చర్మానికి, యాంటీఆక్సిడెంట్ ప్రయోజనాలకు మంచిది. ఇందులో ఫైబర్ , మెగ్నీషియం కూడా ఉంటాయి. ఇది జీర్ణక్రియ , రక్తంలో చక్కెర నియంత్రణలో సహాయపడుతుంది.

**రెండిటిలో ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందంటే**

మీరు చౌకైన, ప్రోటీన్ అధికంగా ఉండే వెన్నని తీసుకోవాలనుకుంటే వేరుశెనగ వెన్న మంచి ఎంపిక. ఇది శక్తినిచ్చే , గుండెకు ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉంటుంది. మరోవైపు ఫైబర్, విటమిన్ మెగ్నీషియం వంటి పోషకాలకు ప్రాధాన్యత ఇచ్చినా లేదా వేరుశెనగ తింటే అలెర్జీ ఉన్నవారు బాదం వెన్నని ఎంచుకోవడం మంచిది. ఇది చర్మం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు మరింత ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. మొత్తంమీద బడ్జెట్ పరిమితంగా ఉండి.. ప్రోటీన్ కావాలి అనుకుంటే వేరుశెనగ వెన్నను ఎంచుకోండి. అయితే శరీరానికి అధిక మొత్తంలో పోషకాలు కావాలనుకుంటే బాదం వెన్న మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

**మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..**

ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# రోజుని ఆరోగ్యకరమైన ఈ ఐదు టిఫిన్స్ తో మొదలు పెట్టండి.. పుష్కలమైన శక్తి మీ సొంత



ఆరోగ్యంగా ఉండాలంటే అల్పాహారం స్కిప్ చేయవద్దు అని నిపుణులు చెబుతారు. మన దేశంలో అల్పాహారం విషయంలో కూడా భిన్న రుచులున్నాయి. కొంతమంది ఉదయం టీతో పాటు బ్రెడ్, రస్క్, నమ్కీన్ మొదలైన వాటిని తినడానికి ఇష్టపడతారు. మరికొందరు అల్పాహారంలో బంగాళాదుంప పరాఠా, పూరీ మొదలైన వాటిని కూడా తీసుకుంటారు. అయితే మరికొందరు ఇడ్లీ, ఉప్మా వంటి వాటిని తింటారు. ఈ రోజు రోజుని మొదలు పెట్టే ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి తెలుసుకుందాం, ఇవి ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. పుష్కలంగా శక్తిని ఇస్తాయి. భారతదేశంలో చాలా మంది ఉదయం టీతో రోజుని ప్రారంభిస్తారు. అల్పాహారం పేరుతో టీతో పాటు కుకీలు, బిస్కెట్లు, నమ్కీన్ మొదలైన వాటిని తీసుకుంటారు. ఇవి శరీరానికి దాదాపు ఎటువంటి పోషకాలను అందించవు. పైగా ఆరోగ్యానికి హానికరం. ఉప్పు కలిపిన స్నాక్స్, టీతో బిస్కెట్లు వంటివి తినడం అసిడిటీకి కారణమవుతాయి. ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం కూడా ముఖ్యం. ఎందుకంటే రాత్రంతా ఏమీ తినకపోవడంతో కడుపు ఖాళీగా ఉంటుంది. కనుక ఉదయం తీసుకునే అల్పాహారం మధ్యాహ్నం భోజనం చేసే వరకు శక్తిని ఇస్తుంది. కనుక టిఫిన్ గా ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం ముఖ్యం. ఎవరైనా సరైన అల్పాహారం తీసుకోక పోయినా లేదా అల్పాహారంలో ఆరోగ్యకరమైనవి తినకపోయినా త్వరగా అలసిపోవడమే కాదు త్వరగా స్నాక్స్ ని తినాలని కోరుకుంటారు. ఇలా అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం వల్ల బరువు పెరుగుతారు. భారతదేశంలో చాలా మంది ఉదయం టీతో రోజుని ప్రారంభిస్తారు. అల్పాహారం పేరుతో టీతో పాటు కుకీలు, బిస్కెట్లు, నమ్కీన్ మొదలైన వాటిని తీసుకుంటారు. ఇవి శరీరానికి దాదాపు ఎటువంటి పోషకాలను అందించవు. పైగా ఆరోగ్యానికి హానికరం. ఉప్పు కలిపిన స్నాక్స్, టీతో బిస్కెట్లు వంటివి తినడం అసిడిటీకి కారణమవుతాయి. ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం కూడా ముఖ్యం. ఎందుకంటే రాత్రంతా ఏమీ తినకపోవడంతో కడుపు ఖాళీగా ఉంటుంది. కనుక ఉదయం తీసుకునే అల్పాహారం మధ్యాహ్నం భోజనం చేసే వరకు శక్తిని ఇస్తుంది. కనుక టిఫిన్ గా





ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం ముఖ్యం. ఎవరైనా సరైన అల్పాహారం తీసుకోక పోయినా లేదా అల్పాహారంలో ఆరోగ్యకరమైనవి తినకపోయినా త్వరగా అలసిపోవడమే కాదు త్వరగా స్నాక్స్ ని తినాలని కోరుకుంటారు. ఇలా అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం వల్ల బరువు పెరుగుతారు.

1 / 7

ఆరోగ్యంగా ఉండటానికి మీరు మీ ఆహారంలో వివిధ రకాల ధాన్యాలతో చేసిన ఆహారాన్ని చేర్చుకోవాలి, ఎందుకంటే ఇవి శరీరంలోని పోషకాల లోపాన్ని తీరుస్తాయి. వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. ఈ రోజు ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి ఈ రోజు తెలుసుకుంటాము. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి కూడా. ఆరోగ్యంగా ఉండటానికి మీరు మీ ఆహారంలో వివిధ రకాల ధాన్యాలతో చేసిన ఆహారాన్ని చేర్చుకోవాలి, ఎందుకంటే ఇవి శరీరంలోని పోషకాల లోపాన్ని తీరుస్తాయి. వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. ఈ రోజు ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి ఈ రోజు తెలుసుకుంటాము. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి కూడా.

2 / 7

తెప్లా: గుజరాతీ ప్రజల అల్పాహారం. తెప్లా, రుచికరమైనది మాత్రమే కాదు. పోషకాలతో కూడా నిండి ఉంటుంది. ఎందుకంటే చాలా మంది దీనిని మల్టీగ్రెయిన్, సాధారణంగా చిక్‌పా , మిల్లెట్ పిండి, గోధుమ పిండితో తయారు చేస్తారు. శీతాకాలంలో కసూరి మెంతిని తెప్లాలో కూడా ఉపయోగిస్తారు. ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. తెప్లాను వేయించడానికి, శుద్ధి చేసిన నూనెకు బదులుగా దేశీ నెయ్యి లేదా ఇంట్లో తయారుచేసిన వెన్నను ఉపయోగించవచ్చు.

తెప్లా: గుజరాతీ ప్రజల అల్పాహారం. తెప్లా, రుచికరమైనది మాత్రమే కాదు. పోషకాలతో కూడా నిండి ఉంటుంది. ఎందుకంటే చాలా మంది దీనిని మల్టీగ్రెయిన్, సాధారణంగా చిక్‌పా , మిల్లెట్ పిండి, గోధుమ పిండితో తయారు చేస్తారు. శీతాకాలంలో కసూరి మెంతిని తెప్లాలో కూడా ఉపయోగిస్తారు. ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. తెప్లాను వేయించడానికి, శుద్ధి చేసిన నూనెకు బదులుగా దేశీ నెయ్యి లేదా ఇంట్లో తయారుచేసిన వెన్నను ఉపయోగించవచ్చు.

3 / 7

మల్టీగ్రెయిన్ పిండి: పెసర పప్పు, శనగపిండి, సుజీ, మొక్కజొన్న పిండి కలిపి మల్టీగ్రెయిన్ చీలా తయారు చేసుకుని అల్పాహారంగా తినవచ్చు. రోజువారీ ఇబ్బందులను నివారించడానికి అన్ని పదార్థాలను కలిపి రుబ్బుకుని సిద్ధంగా ఉంచుకోవచ్చు. ఈ చీలాకు వివిధ రకాల కూరగాయలను జోడించడం వల్ల ఇది మరింత ఆరోగ్యకరమైన అల్పాహారంగా మారుతుంది. మల్టీగ్రెయిన్ పిండి: పెసర పప్పు, శనగపిండి, సుజీ, మొక్కజొన్న పిండి కలిపి మల్టీగ్రెయిన్ చీలా తయారు చేసుకుని అల్పాహారంగా తినవచ్చు. రోజువారీ ఇబ్బందులను నివారించడానికి అన్ని పదార్థాలను కలిపి రుబ్బుకుని సిద్ధంగా ఉంచుకోవచ్చు. ఈ చీలాకు వివిధ రకాల కూరగాయలను జోడించడం వల్ల ఇది మరింత ఆరోగ్యకరమైన అల్పాహారంగా మారుతుంది.

4 / 7

సుజీ ఉప్మా లేదా పాన్‌కేక్: ఉదయం గోధుమలతో చేసిన లేదా సుజీ ఉపయోగించి ఉప్మా లేదా పాన్కేక్ తయారు చేసుకోవచ్చు. ఈ రెండు ఆహారాలు కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండు విషయాలలోనూ నూనెను పరిమిత పరిమాణంలో ఉపయోగిస్తారు. కనుక ఇది ఫిట్‌నెస్ దృక్కోణంలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. సుజీ ఉప్మా లేదా పాన్‌కేక్: ఉదయం గోధుమలతో చేసిన లేదా సుజీ ఉపయోగించి ఉప్మా లేదా పాన్కేక్ తయారు చేసుకోవచ్చు. ఈ రెండు ఆహారాలు కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండు విషయాలలోనూ నూనెను పరిమిత పరిమాణంలో ఉపయోగిస్తారు. కనుక ఇది ఫిట్‌నెస్ దృక్కోణంలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

5 / 7

**ఓట్స్**: అల్పాహారంలో ఓట్స్ తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఓట్స్ తో తయారు చేసే ఓట్ ఆహారంలో ఫైబర్, ప్రోటీన్, మాంగనీస్, ఫాస్ఫరస్, రాగి, ఇనుము, సెలీనియం, విటమిన్ బి1, జింక్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి మీకు శక్తిని ఇవ్వడంలో పాటు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావవంతంగా ఉంటాయి.

**ఓట్స్**: అల్పాహారంలో ఓట్స్ తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఓట్స్ తో తయారు చేసే ఓట్ ఆహారంలో ఫైబర్, ప్రోటీన్, మాంగనీస్, ఫాస్ఫరస్, రాగి, ఇనుము, సెలీనియం, విటమిన్ బి1, జింక్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి మీకు శక్తిని ఇవ్వడంలో పాటు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావవంతంగా ఉంటాయి.

6 / 7

**బార్లీ**: ఆరోగ్యకరమైన అల్పాహారంగా బార్లీ వంటకాలు బెస్ట్ ఎంపిక. బార్లీ కిచిడి, బార్లీ ఉప్మా, బార్లీ గంజిని ఉదయమే అల్పాహారంగా తీసుకోవచ్చు. బార్లీ గంజిని సిద్ధం చేయడానికి ఎక్కువ సమయం పట్టదు. ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. బార్లీ శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉన్న ధాన్యం కనుక వేసవి కాలంలో బార్లీ గంజిని తీసుకోవాలి. మీరు పాలతో తీపి గంజి చేయవచ్చు లేదా ఉప్పు గంజిని పెసలుతో కలిపి తయారు చేసుకోవచ్చు. దీనికి వేరుశనగపప్పు జోడించడం వల్ల రుచితో పాటు పోషకాలు కూడా పెరుగుతాయి.

**బార్లీ**: ఆరోగ్యకరమైన అల్పాహారంగా బార్లీ వంటకాలు బెస్ట్ ఎంపిక. బార్లీ కిచిడి, బార్లీ ఉప్మా, బార్లీ గంజిని ఉదయమే అల్పాహారంగా తీసుకోవచ్చు. బార్లీ గంజిని సిద్ధం చేయడానికి ఎక్కువ సమయం పట్టదు. ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. బార్లీ శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉన్న ధాన్యం కనుక వేసవి కాలంలో బార్లీ గంజిని తీసుకోవాలి. మీరు పాలతో తీపి గంజి చేయవచ్చు లేదా ఉప్పు గంజిని పెసలుతో కలిపి తయారు చేసుకోవచ్చు. దీనికి వేరుశనగపప్పు జోడించడం వల్ల రుచితో పాటు పోషకాలు కూడా పెరుగుతాయి.

# ఫ్రిడ్జ్ లో వీటిని ఎలా పెడుతున్నారు ఏ ఏ రాక్ లలో ఏవి పెడుతున్నారు




ఫ్రిడ్జ్ లో అన్నీ పదార్థాలు ఉంచటం ఆరోగ్యానికి మంచిది కాదన్న విషయం మనలో చాలా మందికి తెలియదు. కొన్ని వస్తువులు తక్కువ ఉష్ణోగ్రతలలో నిల్వ చేయకపోతే త్వరగా పాడవుతాయి, ఇంకొన్ని మాత్రం చల్లదనంతో నష్టం వాటిల్లుతుంది. అందుకే సరైన రీతిలో నిల్వ చేసే పద్ధతులు తెలుసుకోవడం అవసరం. బంగాళదుంపలు, ఉల్లిపాయలు వంటి వాటిని చల్లని ప్రదేశంలో ఉంచడం వల్ల తేమ చేరి మొలకలు రావడం జరుగుతుంది. ఇవి గదిలో, గాలి చల్లగా ఉండే చోట ఉంచడం మంచిది. అలాగే క్యారెట్, ముల్లంగి, కాలీఫ్లవర్ వంటి కూరగాయలు మాత్రం తక్కువ ఉష్ణోగ్రతల్లో నిల్వ చేస్తే ఎక్కువ కాలం తాజాగానే ఉంటాయి. ఆకుకూరలు నేరుగా ఫ్రిడ్జ్ లో ఉంచడం వల్ల తేమ చేరి పాడైపోతాయి. వాటిని మొదటగా శుభ్రంగా కడిగి నీరు పూర్తిగా తొలగించిన తర్వాతే ఫ్రిడ్జ్ లో పెట్టాలి. అలాగే కూరగాయలను ప్లాస్టిక్ కవర్ లేదా గట్టి సంచుల్లో ఉంచడం వల్ల గాలి వెళ్లదీయక పాడైపోతాయి. కాబట్టి కాగితపు సంచులు లేకపోతే పలుచటి కాటన్ బట్టలో చుట్టి పెడితే తాజాగా ఉంటాయి. తేమ ఉండే పదార్థాలు ఫ్రిడ్జ్‌లో ఉంచినప్పుడు త్వరగా పాడయ్యే ప్రమాదం ఉంటుంది. కాలీఫ్లవర్, నారింజ, జామలు, క్యారెట్ వంటి పదార్థాలను వాడే ముందు కడగడం మంచిది కానీ నిల్వ చేసే సమయంలో తడిగా ఉంచకూడదు. శుభ్రంగా తుడిచిన తర్వాత ఫ్రిడ్జ్ లో ఉంచితే ఎక్కువ రోజులు నిలుస్తాయి. ఫ్రిడ్జ్ లో ప్రతి రాక్ ను అవసరానికి అనుగుణంగా వాడాలి. ఎగువ భాగంలో ఉడకబెట్టిన పదార్థాలు, మధ్య భాగంలో పాలు, పెరుగు వంటి పదార్థాలు ఉంచితే మంచిది. తలుపులో సాస్ బాటిళ్లు, తాగునీరు వంటి వస్తువులకు స్థానం ఇవ్వాలి. ఏదైనా తినే పదార్థాన్ని ఫ్రిడ్జ్ లో పెట్టేటప్పుడు మూత పెట్టకుండా పెడితే దాని వాసన మారిపోతుంది. అంతేకాదు ఆ వాసన వేరే ఆహార పదార్థాలకు కూడా అంటుకొని అవి కూడా పాడైపోయే ఛాన్స్ ఉంది. అందుకే ఫ్రిడ్జ్ లో ఏది పెట్టినా మూత పెట్టి ఉంచాలి. ఆహారాన్ని క్లాత్, పేపర్ లో చుట్టి నిల్వ చేయడం మంచిదే.. కానీ గట్టిగా చుట్టడం వల్ల గాలి వెళ్లదు. దాంతో వేడి నిలిచిపోతుంది. ఇలా ఉంచిన పదార్థం త్వరగా పాడయ్యే అవకాశం ఉంటుంది. ఈ సూచనలను పాటిస్తే ఫ్రిడ్జ్ వినియోగం వల్ల కలిగే నష్టం నివారించవచ్చు. పదార్థాలు తాజాగా ఉండేలా చూసుకోవచ్చు.

# వేసవి వేడికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారా..? ఈ జ్యూస్ తాగితే అంతా సెట్ అయిపోతుంది..!



వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలతో శరీరం నీరసం చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో శరీరాన్ని చల్లగా ఉంచే ప్రకృతిసిద్ధమైన డ్రింక్ లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో బత్తాయి జ్యూస్ అత్యుత్తమమైనదిగా చెప్పవచ్చు. ఈ పండులో విటమిన్ సి, విటమిన్ ఎ, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్, ఫైబర్ తోపాటు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవన్నీ శరీరానికి అవసరమైన మూలకాలు. ప్రతి రోజు బత్తాయి రసం తాగడం వల్ల ఈ పోషకాలు నిత్యం అందుతాయి వేడి వల్ల శరీరం బలహీనంగా మారినప్పుడు గ్లాసంత బత్తాయి రసం తాగితే తక్షణం శక్తిని తిరిగి పొందే అవకాశం ఉంది. ఇది శరీరాన్ని ఉల్లాసంగా ఉంచుతుంది. వేడి వల్ల ఏర్పడే నీరసం, తలనొప్పి వంటి లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల లోపలుండే వేడి తగ్గిపోతుంది. వేసవిలో అధికంగా కనిపించే హీట్ స్ట్రోక్ నుంచి రక్షణ లభిస్తుంది. శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచే సహజ మార్గాల్లో ఇది ఒకటి. విటమిన్ సి శరీరంలో రోగాలకు ప్రతిఘటించే శక్తిని పెంపొందిస్తుంది. ఈ పండు ద్వారా తీసుకునే జ్యూస్ ఈ శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ కొద్దిపాటి బత్తాయి రసం తాగటం వల్ల మానసిక శక్తి కూడా ఉత్సాహంగా ఉంటుంది. ఈ డ్రింక్ తాగడం వల్ల చర్మంపై సహజమైన కాంతి కనిపిస్తుంది. వేసవిలో చర్మం పొడిబారే అవకాశం ఎక్కువగా ఉంటే.. బత్తాయి జ్యూస్ తాగడం ద్వారా చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది. బత్తాయి రసం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించే గుణాలు ఇందులో ఉన్నాయి. వేసవిలో తక్కువ ఆహారం తీసుకునే సమయంలో జీర్ణక్రియ సహజంగా జరిగేందుకు ఇది ఎంతో మేలు చేస్తుంది వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచడం, శక్తిని నిలుపుకోవడం, చర్మ ఆరోగ్యం పరిరక్షించుకోవడం కోసం బత్తాయి జ్యూస్ నిత్యం తీసుకోవడం చాలా ఉపయోగకరం. సహజంగా లభించే ఈ రసం తాగడం వల్ల ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# ఇవి తింటే కొలెస్ట్రాల్ కంట్రోల్ లో ఉంటుంది.. గుండెకు మంచిదంటున్నారు నిపుణులు..!



ప్రస్తుత కాలంలో చెడు కొలెస్ట్రాల్ సమస్య చాలా మందిని వేధిస్తోంది. ఇది గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారుతోంది. ప్రాసెస్డ్ ఫుడ్ కు బదులుగా డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. రోజూ కొన్ని గింజలను మితంగా తింటే శరీరానికి శక్తి లభించడంతో పాటు గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇప్పటి జీవనశైలి కారణంగా కొలెస్ట్రాల్ స్థాయిలు బాగా పెరిగిపోతున్నాయి. పనిలో ఒత్తిడి, శారీరక శ్రమ తగ్గిపోవడం, వేళకు తినకపోవడం, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం వంటి కారణాలు చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి దారితీస్తున్నాయి. ఇది గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారవచ్చు. ఈ సమస్యను ఎదుర్కోవడం కోసం సరైన ఆహారం తీసుకోవడం అవసరం. బాదంలో ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. రోజూ కొన్ని బాదం గింజలు నానబెట్టి తింటే.. శరీరానికి శక్తి అందడమే కాకుండా కొలెస్ట్రాల్ స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. బాదం వల్ల గుండె పనితీరు మెరుగవుతుంది. సహజమైన తీపి కలిగిన ఖర్జూరాల్లో పాలీఫినాల్స్ ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ 2 లేదా 3 ఖర్జూరాలు తినడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. పిస్తా గింజల్లో పోషకాలు అధికంగా లభిస్తాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తొలగించడంలో సహకరిస్తాయి. ఉదయాన్నే 5 నుంచి 6 పిస్తా తినటం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తాయి. ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా లభించే వాల్ నట్స్ గుండెకు ఎంతో మేలు చేస్తాయి. ఇవి మంచి కొవ్వులను పెంచుతూ.. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించే లక్షణం కలిగి ఉంటాయి. ఎండుద్రాక్షలో సహజ తీపిదనంతో పాటు విటమిన్ లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రాత్రిపూట నానబెట్టి ఉదయం తినటం చాలా మంచిది. జీడిపప్పులో హెల్తీ ఫ్యాట్స్ ఉన్నాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడతాయి. అయితే ఎక్కువగా కాకుండా మితంగా రోజూ కొన్ని తీసుకోవాలి. ప్రూన్స్ ఎండబెట్టిన పండ్లు. ఇవి ఫైబర్‌తో నిండి ఉంటాయి. ఫైబర్ వల్ల కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. వీటిని స్నాక్ లా లేదా సలాడ్ లో కలిపి తినొచ్చు. పెకాన్స్ అనే గింజల్లో అధికంగా ఫైబర్ ఉంటుంది. ఇవి చెడు కొలెస్ట్రాల్ తగ్గించి గుండెను కాపాడతాయి. శరీర బరువు నియంత్రించడంలో కూడా సహాయపడతాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం అనేక సమస్యలకు కారణమవుతుంది. అలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా ఉండాలంటే ప్రాసెస్డ్ ఫుడ్ కి బదులుగా డ్రై ఫ్రూట్స్ ను ఆహారంలో చేర్చాలి. ఇవి ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడతాయి, గుండెను కాపాడతాయి. ప్రతిరోజూ తగిన మోతాదులో తీసుకుంటే మెరుగైన ఆరోగ్యాన్ని పొందొచ్చు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

శ్రీచక్ర
మంగళవారం 28- 10 - 2025

# అదిరిపోయే లుక్‌తో కొత్త ఈవీ స్కూటర్.. మార్కెట్‌లో అమ్మకాల పూనకాలే




ప్రస్తుతం రోడ్లపై ఎక్కడ చూసినా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు సర్రున దూసుకుపోతున్నాయి. పట్టణ వాసులతో పాటు గ్రామీణులు కూడా వాటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ కంపెనీలన్నీ ఎలక్ట్రిక్ విభాగంతో పలు మోడళ్లను రూపొందించి మార్కెట్ లోకి విడుదల చేస్తున్నాయి. అలాంటి కంపెనీలలో టీవీఎస్ ఒకటి. దీని నుంచి విడుదలయ్యే వాహనాల కోసం ప్రజలు ఎదురు చూస్తుంటారనడం అతిశయోక్తి కాదు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎలక్ట్రిక్ వాహనాలనూ టీవీఎస్ విడుదల చేస్తోంది. వాటిలో ఐక్యూబ్ ఒకటి. దీనికి కొనుగోలు దారుల ప్రశంసలు లభించాయి. ఈ నేపథ్యంలో ఈ కంపెనీ నుంచి ఐక్యూబ్ ఎస్టీ అనే ఎలక్ట్రిక్ స్కూటర్ విడుదలైంది. దీని ప్రత్యేకతలు, ఇతర వివరాలు తెలుసుకుందాం. టీవీఎస్ ఐక్యూబ్ ఎస్టీ డిజైన్ చాలా ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ముందు భాగంలో ఐక్యూబ్ బ్యాడ్జ కింద ఎస్టీ అనే డెకెల్స్ ప్రత్యేకంగా కనిపిస్తున్నాయి. ముందు భాగంలో డీఆర్ఎల్ ఎల్ఈడీ హెడ్ ల్యాంపులు, టర్న్ ఇండికేటర్లు బాగున్నాయి. వెనుక భాగంలో టెయిల్ ల్యాంపుతో పాటు ఇండికేటర్, క్యూ పార్క్ అసిస్ట్ బ్యాడ్జీ ఆకట్టుకుంటున్నాయి. స్కూటర్ ఆన్ చేసినప్పుడు, చార్జ్ కోసం ప్లగ్ చేసినప్పుడు పవర్ యూనిట్ లోని టీవీఎస్ ఎలక్ట్రిక్ బ్యాడ్జీ నీలం రంగులోకి మారిపోతుంది. కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌లో ఏడు అంగుళాల డిస్ ప్లే ఏర్పాటు చేశారు. జియోఫె?న్సింగ్, రైడ్ డేటా విశ్లేషణ, టర్న్‌బైటర్న్ నావిగేషన్ తదితర స్మార్ట్ ఫీచర్లు అందించడానికి ఫోన్‌తో కనెక్ట్ చేసుకోవచ్చు. ఎడమవైపు హ్యాండిల్‌పై ఉన్న జాయ్ స్టిక్‌తో చాలా సులువుగా నియం?త్రణ చేసుకోవచ్చు. దీనితో పాటు ఎడమవైపున హాజార్డ్ లైట్, పార్కింగ్ మోడ్, మోడ్ స్విచ్ కూడా ఏర్పాటు చేశారు. కొత్త టీవీఎస్ ఐక్యూబ్ ఎస్టీ స్కూటర్ 3.4 కేడబ్ల్యూహెచ్, 5.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఎంపికలతో అందుబాటులోకి వచ్చింది. సింగిల్ చార్జ్‌తో సుమారు 110 కిలోమీటర్ల నుంచి 150 కిలోమీటర్ల వరకూ ప్రయాణం చేయవచ్చు. కేవలం నాలుగు గంటల సమయంలో బ్యాటరీని సున్నా నుంచి 80 శాతం వరకూ చార్జింగ్ చేసుకునే అవకాశం ఉంది. నగరంలో ప్రయాణానికి అనువుగా ఈ స్కూటర్‌ను తయారు చేశారు. టీవీఎస్ విడుదల చేసిన ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్ ఇప్పటికే మార్కెట్‌లో విక్రయాల పరంగా దూసుకువెళుతోంది. దీన్ని పూర్తిగా చార్జింగ్ చేస్తే సుమారు 75 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. దాని కొనసాగింపులో భాగంగా ఐక్యూబ్ ఎస్టీని తీసుకువచ్చారు. కొత్త స్కూటర్‌లో 32 లీటర్ల బూట్ స్పేస్ అదనపు ప్రత్యేకత. ముఖ్యంగా మెరుగైన డిజైన్, అధునాతన ఫీచర్లు, మంచి పనితీరుతో టీవీఎస్ కొత్త స్కూటర్ ఆకట్టుకుంటోంది.

# రేమండ్ నుంచి మరో కొత్త కంపెనీ.. వాటాదారులకు ఎంత లాభమంటే



ప్రముఖ టెక్స్‌టైల్స్ వ్యాపార దిగ్గజం రేమండ్ కంపెనీ గురించి మన దేశంలో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ సంస్థ తయారు చేసిన వస్త్రాలకు ఎంతో డిమాండ్ ఉంటుంది. హుందాతనానికి, స్టైల్‌కు ప్రతీకగా రేమండ్ వస్త్రాలు నిలుస్తాయి. ఈ నేపథ్యంలో ఆ కంపెనీ కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. రియల్టీ బిజినెస్ విభాగాన్ని విడదీసి ప్రత్యేక విభాగంగా తయారు చేసింది. అంటే రేమండ్ లిమిటెడ్ (ఆర్ఎల్) నుంచి రేమండ్ రియల్టీ లిమిటెడ్ (ఆర్ఆర్ఎల్) విడిపోతోంది. ఈ నేపథ్యంలో ఆర్ఎల్ షేర్ హోల్డర్లకు కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం. రేమండ్ లిమిటెడ్ కంపెనీ తనలోని రియల్టీ బిజినెస్ విభాగాన్ని రేమండ్ రియల్టీ లిమిటెడ్ అనే పేరుతో ప్రత్యేక కంపెనీగా విడదీసింది. దీనికి కంపెనీ బోర్డు కూడా ఆమోద ముద్ర వేసింది. 2025 మే ఒకటి నుంచి ఈ డీమెర్జర్ అమల్లోకి వచ్చింది. దీంతో రేమండ్ రియల్టీ లిమిటెడ్ షేర్లు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంచ్ (ఎన్ఎస్ఈ)లలో జాబితా చేయబడతాయి. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) కూడా ఈ డీమెర్జర్‌ను ఆమోదించింది. రేమండ్ లిమిటెడ్ తీసుకున్న నిర్ణయంతో వాటాదారులకు మరింత లాభం కలుగుతుందని కంపెనీ చెబుతోంది. దేశ ప్రాపర్టీ మార్కెట్‌లో పురోగతి సాధించే అవకాశం ఉంటుంది. దీనిలో భాగంగా వాటాదారులకు 1:1 ప్రాతిపదికన షేర్లు జారీ చేస్తారు. అంటే రేమండ్ లిమిటెడ్‌లో వాటాదారులకు ఒక్క షేర్‌కు రేమండ్ రియల్టీ షేరును కేటాయిస్తారు. రేమండ్ లిమిటెట్ తీసుకున్న ఈ నిర్ణయం వెనుక అనేక బలమైన కారణాలున్నాయి. వ్యాపారాన్ని పునర్వ్యవస్థీకరించే విధానంలో భాగంగా ఈ డీమెర్జర్ జరిగినట్టు తెలుస్తోంది. ఎందుకంటే రేమండ్ లిమిటెడ్ మొత్తం ఆదాయంలో రియల్టీ వ్యాపారం దాదాపు 24 శాతం వాటా ఉంది. 2023-24లో విడిగా 43 శాతం వృద్ధితో సుమారు రూ.1,593 కోట్ల టర్నోవర్ సంపాదించింది. డీమెర్జర్‌కు సంబంధించి రేమండ్ లిమిటెడ్ వాటాదారులకు రేమండ్ రియల్టీ 6,65,73,731 ఈ?క్విటీ షేర్లను జారీ చేయనుంది. రియల్ వ్యాపారంలో మరింత ప్రగతి సాధించడం, కొత్త పెట్టుబడిదారులను ఆకట్టుకోవడం, వ్యూహాత్మక భాగస్వాములను చేర్చుకోవడానికి రేమండ్ రియల్టీ లిమిడెట్ అ?త్యంత ప్రాధాన్యం ఇవ్వనుంది. రేమండ్ రియల్టీ విభాగానికి థానేలో సుమారు వంద ఎకరాల భూమి ఉంది. మరో 40 ఎకరాలను అభివృద్ధి చేస్తున్నారు. అక్కడ సుమారు రూ.9 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. వాటి నుంచి రూ 16 వేల కోట్లకు పైగా ఆదాయం ఆర్జించే అవకాశం ఉంది. గతంలో కూడా రేమండ్ తన హోటల్ విభాగాన్ని విడదీసి ప్రత్యేక సంస్థగా తయారు చేసింది. తాజాగా రియల్టీ విభాగాన్ని కూడా వేరు చేసింది.

# 4 గంటల ప్రయాణం కేవలం 25 నిమిషాల్లోనే.. త్వరలో హైపర్‌లూప్ రైలు



కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం ఒక వీడియోను షేర్ చేస్తూ, హైపర్‌లూప్ ప్రయాణ మార్గాల్లో ఆధునిక మార్పులను ప్రోత్సహించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని అన్నారు. ఐఐటీ మద్రాస్‌కు రెండుసార్లు ఒక్కొక్కరికి.. భారతదేశంలో మొట్టమొదటి హైపర్‌లూప్ ప్రాజెక్ట్ ముంబై పూణే మధ్య ప్రతిపాదించారు. ప్రస్తుతం ఈ దూరం 3-4 గంటల్లో చేరుకుంటుంది. అయితే హైపర్‌లూప్ ద్వారా ఈ ప్రయాణం కేవలం 25 నిమిషాల్లో పూర్తవుతుంది. నివేదిక ప్రకారం, 24 నుండి 28 మంది ప్రయాణికులు ఒక పాడ్‌లో కూర్చోవచ్చు. హార్ట్ హైపర్‌లూప్ మొదటి విజయవంతమైన పరీక్ష 2019లో జరిగింది. హైపర్‌లూప్ అనేది ఒక హై-స్పీడ్ రైలు. ఇది ఒక ట్యూబ్‌లోని వాక్యూమ్‌లో నడుస్తుంది. దీని గరిష్ట వేగం గంటకు వెయ్యి కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఇందులో పాడ్‌లు వాక్యూమ్ ట్యూబ్ లోపల అయస్కాంత సాంకేతికతతో నడుస్తాయి. ఈ వ్యవస్థలో శక్తి వినియోగం చాలా తక్కువగా ఉంటుంది. అలాగే ఇది దాదాపు జీరో పోల్యూషన్‌ను ఉత్పత్తి చేస్తుంది. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం ఒక వీడియోను షేర్ చేస్తూ, హైపర్‌లూప్ ప్రయాణ మార్గాల్లో ఆధునిక మార్పులను ప్రోత్సహించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని అన్నారు. ఐఐటీ మద్రాస్‌కు రెండుసార్లు ఒక్కొక్కరికి ఒక మిలియన్ డాలర్ల గ్రాంట్ ఇచ్చామని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడానికి మూడవసారి ఒక మిలియన్ డాలర్ల గ్రాంట్ ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ హైపర్‌లూప్ ప్రారంభంతో 300 కిలోమీటర్ల ప్రయాణాన్ని కేవలం 30 నిమిషాల్లోనే పూర్తి చేయవచ్చు అని అన్నారు. స్పానిష్ కంపెనీ గెగ్రాస్ హైపర్‌లూప్ వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. యూరోపియన్ నగరాలను గంటకు 1000 కి.మీ వేగంతో అనుసంధానించడం దీని లక్ష్యం బెంగళూరు-చెన్నై మధ్య హైపర్‌లూప్ రైలును నడపడానికి రైల్వేలు ఒక ప్రణాళికపై పని చేస్తున్నాయి. రైల్వే మంత్రిత్వ శాఖ, ఐఐటీ మద్రాస్ ఈ సాంకేతికతపై పరిశోధనలు చేస్తున్నాయి. ఈ దూరాన్ని కేవలం 30 నుండి 40 నిమిషాల్లోనే అధిగమించవచ్చు. చైనా ఏరోస్పేస్ సైన్స్ అండ్ ఇండస్ట్రీ కార్పొరేషన్ హైపర్‌లూప్ ఆధారిత మాగ్లెవ్ రైలును అభివృద్ధి చేస్తోంది. 2025 నాటికి గంటకు 1000 కి.మీ. వేగంతో చేరుకునేలా ప్లాన్ చేస్తున్నారు అధికారులు.

# మరిన్ని వడ్డీరేట్ల కోతలు.. ఆరేండ్ల కనిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం



**ఏప్రిల్‌లో 3.16 శాతానికి తగ్గిన ధరల సూచీ**
**వచ్చే ఆర్బీఐ ద్రవ్యసమీక్షల్లో రెపో కోతలకు అవకాశం**

న్యూఢిల్లీ, మే 13: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను మరింతగా తగ్గించేందుకున్న అవకాశాలు మెరుగయ్యాయి. గత నెలకుగాను రిటైల్ ద్రవ్యోల్బణం దాదాపు ఆరేండ్ల కనిష్ఠానికి తగ్గింది. ఏప్రిల్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 3.16 శాతంగా నమోదైనట్టు మంగళవారం విడుదలైన జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) డాటా చెప్తున్నది. 2019 జూలైలో 3.15 శాతంగా నమోదైంది. మళ్లీ ఆ దరిదాపుల్లోకి ధరల సూచీ ఇప్పుడే శాంతించింది. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో రెపోరేటు ఇంకా దిగొస్తుందన్న అంచనాలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును పావు శాతం (25 బేసిస్ పాయింట్లు) చొప్పున మొత్తం అర శాతం (50 బేసిస్ పాయింట్లు) తగ్గించింది. ఫలితంగా 6 శాతానికి దిగొచ్చింది.

**ఆర్బీఐ అనుకున్నట్టుగానే..**

ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం ఓవరాల్‌గా 4 శాతంగా ఉండొచ్చని ఆర్బీఐ అంచనా వేసింది. తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో 3.6 శాతంగా, రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో 3.9 శాతంగా, మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో 3.8 శాతంగా, నాల్గో త్రైమాసికం (జనవరి-మార్చి)లో 4.4 శాతంగా నమోదు కావచ్చన్నది. ఈ ద్రవ్యోల్బణం ఆధారంగానే ఆర్బీఐ విధానాన్ని ప్రకటిస్తుందన్నది తెలిసిందే. ఈ నేపథ్యంలో నెలవారీ గణాంకాలు అంచనాలకు తగ్గట్టుగానే వస్తుండటంతో వడ్డీరేట్లు ఇంకా తగ్గుతాయన్న అభిప్రాయాలు క్రమేణా పెరుగుతున్నాయి. ఎన్ఎస్‌వో డాటా ప్రకారం.. ఏప్రిల్‌లో కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, ఇతర ప్రొటీన్ సమృద్ధి ఆహారోత్పత్తుల ధరలు శాంతించాయి. దీంతో ఆహార ద్రవ్యోల్బణం గత నెలలో 1.78 శాతంగానే ఉన్నది. 2021 అక్టోబర్ తర్వాత ఇదే తక్కువ. గతంతో పోల్చితే ఆలుగడ్డ, టమాట, చికెన్, జీరా వంటివాటి ధరలు తగ్గాయని ఎన్ఎస్‌వో చెప్పుకొచ్చింది. ఇక అంతకుముందు నెల మార్చిలో 2.69 శాతంగా, నిరుడు ఏప్రిల్‌లో 8.7 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం ఉండటం గమనార్హం. అలాగే రిటైల్ ధరల సూచీ కూడా ఈ మార్చిలో 3.34 శాతంగా, గత ఏడాది ఏప్రిల్‌లో 4.83 శాతంగా ఉన్నట్టు ఎన్ఎస్‌వో ఈ సందర్భంగా తెలియజేసింది.

# పరిశ్రమలకు భూములేవి?



## టీజీఐఐసీలో నిలిచిన భూముల కేటాయింపు

## అధికార పార్టీ సిఫారసు ఉంటేనే దరఖాస్తుల పరిశీలన

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ): భారీగా పెట్టుబడులు తెస్తున్నట్టు, పారిశ్రామికరంగానికి పెద్దపీట వేస్తున్నట్టు ప్రభుత్వం పదేపదే చేస్తున్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో మాత్రం ఆచరణకు నోచుకోవడం లేదు. గత సంవత్సరకాలంగా పరిశ్రమల కోసం భూముల కేటాయింపును టీజీఐఐసీ నిలిపివేయడమే ఇందుకు నిదర్శనమని పరిశీలకులు పేర్కొంటున్నారు. చిన్నచిన్న యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలనుకునే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు భూముల కోసం టీజీఐఐసీ కార్యాలయం చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. కేవలం ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫారసు ఉన్నవారికి మాత్రమే భూములు విక్రయిస్తుండగా, ఎవరి సిఫారసు లేకుండా ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తులను పరిశీలించే నాథుడే లేకుండాపోయాడు. సొంత వ్యాపారాలపై దృష్టి పెడుతున్న యువత ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు ముందుకొస్తున్నారు. పారిశ్రామికరంగంలో 95 శాతం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలే (ఎంఎస్ఎంఈ) ఉన్నాయి. అత్యధికంగా ఉపాధిని కల్పిస్తున్నది కూడా ఈ పరిశ్రమలే. రూ.50 కోట్లలోపు పెట్టుబడి ఉన్న పరిశ్రమలన్నీ ఈ కోవలోకి వస్తాయి. వీటికి భూమి కూడా పెద్దగా అవసరం ఉండదు. సుమారు 500 గజాల నుంచి రెండు ఎకరాలలోపు భూమి ఉంటే చాలు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రోత్సాహకాలు కూడా లభిస్తుండటంతో చాలామంది తమ అభిరుచులకు అనుగుణంగా ఏదో ఒక చిన్నతరహా పరిశ్రమను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొస్తున్నారు. వీరికి భూమి కొనుగోలు చేయడం అనివార్యం. టీజీఐఐసీ అభివృద్ధి చేసిన లేఔట్లలో భూములు కొనుగోలుచేస్తే న్యాయపరంగా ఎటువంటి చిక్కులు ఉండకపోవడంతోపాటు ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు కూడా సులభంగా లభిస్తాయి. అందుకే ఎక్కువశాతం మంది ప్రైవేటుగా భూములు కొనుగోలు చేసే బదులు టీజీఐఐసీ పారిశ్రామికవాడలవైపే మొగ్గుచూపుతారు.

### సిఫారసు ఉన్నవారికే ప్రాధాన్యం

టీజీఐఐసీ దాదాపు ఏడాదికాలం నుంచి భూముల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా నిలిపివేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో పారదర్శకంగా భూముల కేటాయింపు జరిగేది. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను వారంవారం పరిశీలించి అర్హతలకు అనుగుణంగా భూములు కేటాయించేవారు. వచ్చిన దరఖాస్తులను పరిష్కరించి భూముల కేటాయింపుకోసం గతంలో ప్రతివారం బోర్డు సమావేశాన్ని నిర్వహించేవారు. అయితే ఏడాదికాలంగా ఈ సమావేశాలు జరగక.. దరఖాస్తులన్నీ పెండింగులో ఉన్నాయి. అధికారపార్టీ ఎమ్మెల్యేలు, మంత్రుల నుంచి వచ్చిన సిఫారసుల ప్రకారమే భూముల కేటాయింపు జరుగుతున్నది తప్ప సొంతంగా ముందుకొచ్చేవారి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో కూడా పరిశీలించడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

### మా ప్రయత్నం వృథా ప్రయాస

టీజీఐఐసీ కార్యాలయానికి వెళ్తే ఉన్నతాధికారులు ఎవరూ అందుబాటులో ఉండటంలేదని, కిందిస్థాయి అధికారులు పట్టించుకోవడంలేదని కొందరు పారిశ్రామికవేత్తలు తెలిపారు. ప్రైవేటుగా భూములు కొనుగోలుచేసి యూనిట్ పెట్టుకుందామంటే ప్రభుత్వం నుంచి రావాల్సిన సబ్సిడీలు వస్తాయో.. రావో అనే సందేహం ఉందని, అందుకే టీజీఐఐసీ చుట్టూ తిరుగుతున్నామన్నారు. తమ ప్రయత్నాలు వృథా ప్రయాసగానే మారుతున్నాయని వాపోతున్నారు.

### బీఆర్ఎస్ హయాంలోనే ల్యాండ్ బ్యాంక్%ా

ఒకవైపు పారిశ్రామికవాడల కోసం ప్రభుత్వం చేస్తున్న భూసేకరణ యత్నాలకు రైతులనుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. గత బీఆర్ఎస్ సర్కారు ప్రభుత్వ భూములతో కూడిన దాదాపు 1.50 లక్షల ఎకరాల ల్యాండ్‌బ్యాంక్‌ను సిద్ధం చేసింది. దాదాపు 156 వరకూ ఇండస్ట్రియల్ పార్క్‌లను నెలకొల్పి 28 వేల ఎకరాలకుపైగా భూములను పరిశ్రమలకు కేటాయించింది. చాలా పార్కులలో మౌలిక సదుపాయాలు కల్పించి పరిశ్రమలకు కేటాయించాల్సి ఉంది. ప్రస్తుత ప్రభుత్వం ఆ దిశగా దృష్టి పెట్టకుండా కేవలం పెట్టుబడులు తెస్తున్నట్టు ఊదరగొడుతున్నది. స్థానికంగా అనేకమంది ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొస్తున్నా%ా% వారికి భూములు కేటాయించకుండా బహుళజాతి కంపెనీలు వస్తున్నాయంటూ ప్రచారం చేస్తున్నది. మల్టీ నేషనల్ కంపెనీలు రావాల్సిన అవసరం ఎంత ఉన్నదో, ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు తోడ్పడాల్సిన అవసరం అంతకన్నా ఎక్కువ ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

# సూచీల్లో ప్రాఫిట్ బుకింగ్




**సెన్సెక్స్ 1,282, నిఫ్టీ 346 పాయింట్ల పతనం**

ముంబై, మే 13: దేశీయ స్టాక్ మార్కెట్ల ర్యాలీకి బ్రేక్‌పడింది. ఐటీ, వాహన, ప్రైవేట్ బ్యాంకింగ్ రంగ షేర్లలో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో మంగళవారం సూచీలు భారీగా నష్టపోయాయి. ఇంట్రాడేలో 1,386 పాయింట్లు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరికి మార్కెట్ ముగిసే సమయానికి 1,281.68 పాయింట్లు లేదా 1.55 శాతం నష్టపోయి 81,148.22 వద్ద ముగిసింది. 30 షేర్ల ఇండెక్స్ సూచీల్లో 25 సూచీలు నష్టపోగా, కేవలం ఐదు సూచీలు లాభాల్లో ముగిశాయి. మరోసూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ 346.35 పాయింట్లు లేదా 1.39 శాతం కోల్పోయి 24,578.35 వద్ద స్థిరపడింది. ఐటీ రంగ షేర్లు కుదేలయ్యాయి. దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ షేరు 3.54 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. ఐటీతోపాటు ఎఫ్ఎంసీజీ, వాహన రంగ షేర్లలో అమ్మకాలు అత్యధికంగా జరగడం సూచీల పతనానికి కారణమని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

### కదంతొక్కిన రక్షణ రంగ షేర్లు

ఒకవైపు స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయినప్పటికీ మరోవైపు రక్షణ రంగ షేర్లు కదంతొక్కుతున్నాయి. వరుసగా రెండోరోజు మంగళవారం పది శాతానికి పైగా పెరిగాయి. దీంట్లో భారత్ డైనమిక్స్ షేరు అత్యధికంగా 11 శాతానికి పైగా లాభపడింది. యాక్సిస్కేడ్స్ టెక్నాలజీ 5 శాతం, డాటా ప్యాటర్న్ 4 శాతం, భారత్ ఎలక్ట్రానిక్స్ 4 శాతం, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ 3.81 శాతం, మిశ్రాధాతు నిగమ్ 3.44 శాతం, పారస్ డిఫెన్స్ అండ్ స్పేస్ టెక్నాలజీస్ 2.84 శాతం, డీసీఎక్స్ సిస్టమ్స్ 2.81 శాతం చొప్పున పెరిగాయి. డ్రోన్ల తయారీ సంస్థ ఐడియాఫోర్జ్ టెక్నాలజీ 9.26 శాతం ఎగబాకింది.

# గూగుల్ లోగోలో మార్పును గమనించారా..? ఇంతకీ ఏం మారిందంటే..?



ప్రముఖ సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్ లోగోలో స్వల్ప మార్పులు చేసింది. దాదాపు పదేళ్ల తర్వాత గూగుల్ తన ఐకానిక్ లోగోలోను మారుస్తూ నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న లోగోలో ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, నీలం బాక్సులుగా కనిపించేవి. దీనికి బదులుగా ఇకపై ఎరుపు పసుపు రంగులోకి, పసుపు ఆకుపచ్చ రంగులోకి, ఆకుపచ్చ నీలం రంగులోనే కొత్త గ్రేడియంట్ డిజైన్‌ను తీసుకువచ్చింది. అయితే, గూగుల్ త్వరలో మరికొన్ని ఆర్టిఫిషియల్ ఫీచర్స్‌ను పరిచయం చేయబోతున్నది. ఈ క్రమంలోనే కంపెనీ కొత్తగా గ్రేడియంట్ డిజైన్‌లోకి లోగోని మార్చినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం గూగుల్ లోగో ప్రస్తుతం ఐవోఎస్, పిక్సెల్ డివైజ్‌లలో కనిపిస్తున్నది. దాంతో పాటు గూగుల్ 16.18 బీటా వెర్షన్ ఉన్న ఆండ్రాయిడ్ డివైజ్‌లలోనూ ఈ లోగో కనిపిస్తున్నది. ఇదిలా ఉండగా.. గూగుల్ ప్రధానమైన వర్డ్‌మార్క్‌లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదు. గూగుల్ ప్రస్తుతం తన ఉత్పత్తుల్లో ఏఐకి పెద్దపీట వేస్తున్నందున.. భవిష్యత్‌లో గ్రేడియంట్ డిజైన్‌ని ఇతర సేవలకు విస్తరించే అవకాశాలున్నాయని ఓ నివేదిక తెలిపింది. టెక్ దిగ్గజం 2015 తర్వాత తొలిసారిగా లోగోలో మార్పులు చేయడం విశేషం. గూగుల్ కొత్త లోగోపై సోషల్ మీడియా వేదికగా పలువురు స్పందించారు. కొందరు లోగో బాగుందని చెప్పగా.. తేడా ఏం కనిపించడం లేదని తెలిపారు. గూగుల్ లోగో మార్చారా? నాకు పాత లోగోనే ఇష్టమని.. కొత్తదానికంటే పాతదే బాగా కనిపిస్తుందని ఓ యూజర్ చెప్పాడు. ఏఐ, డిజిటల్ ఎక్స్‌పీరియన్స్ పెరుగుతున్న నేపథ్యంలో లోగోను మరింత డైనమిక్‌గా, స్క్రీన్ ఫ్రెండ్లీగా భావిస్తుందని.. జెమినీ వంటి గూగుల్ ఉత్పత్తుల దృశ్య శైలికి సరిపోతుందని మరో యూజర్ పేర్కొన్నారు.

# ఆ నగరాలకు విమాన రాకపోకలు బంద్.. ఎందుకంటే?




న్యూఢిల్లీ: గత నెల 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ 7న పాక్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. పరస్పరం డ్రోన్లు, క్షిపణుల వర్షం కురిపించుకున్నాయి. ఈ నేపథ్యంలో పాక్ సరిహద్దుల్లో ఉన్న ఉత్తర, పశ్చిమ భారతదేశ నగరాల్లోని 32 ఎయిర్‌పోర్టులకు విమానయాన సంస్థలు తమ సర్వీసులను రద్దుచేశాయి . అయితే ఇరుదేశాలు కాల్పుల విరమణ ప్రకటించడంతో పరిస్థితులు క్రమంగా కుదుటపడుతున్నాయి. దీంతో ఎయిర్‌పోర్ట్ అథారిటీ కూడా ఆ 32 విమానాశ్రయాలను తిరిగి తెరవడంతో మళ్లీ విమానాల రాకపోకలు ప్రారంభమయ్యాయి. కాగా, సోమవారం రాత్రి అమృత్‌సర్‌తోపాటు పలు ప్రాంతాల్లో డ్రోన్లు కనిపించడంతో అప్రమత్తమైన ఎయిర్ ఇండియా, ఇండిగో విమానయాన సంస్థలు మరోసారి సర్వీసులను రద్దుచేశాయి. అమృత్‌సర్, జమ్ము, లేహ్, జోధ్‌పూర్, భుజ్, జామ్‌నగర్, చండీగఢ్, రాజ్‌కోట్‌కు మంగళవారం తమ సర్వీసులను నడపడం లేదని ఇండిగో ప్రకటించింది. భద్రతా కారణాల రీత్యా సర్వీసులను రద్దు చేసినట్లు వెల్లడించింది. అదేవిధంగా శ్రీనగర్, జమ్ము, అమృత్‌సర్, లేహ్, చండీగఢ్, రాజ్‌కోట్ నగరాలకు శనివారం (ఏప్రిల్ 17) రాత్రి 11.59 వరకు విమానాలను నడపడం లేదని తెలిపింది. 'ప్రయాణికుల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యం. దీనివల్ల మీ ప్రయాణ ప్రణాళికలకు అ ం త్ ా య ం ఏర్పడినప్పటికీ రద్దు చేయక తప్పడంలేదు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణ చెబుతున్నాం' అని కంపెనీ ప్రకటించింది.



## సెక్రటరీ చేతిలో మోసపోయిన బాలీవుడ్ స్టార్ హీరోయిన్

ప్రముఖ బాలీవుడ్ నటి మాజీ సెక్రటరీ వేదికా శెట్టిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ బిల్లులను తయారు చేసినందుకు ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రముఖ బాలీవుడ్ నటి మాజీ సెక్రటరీ వేదికా శెట్టిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ బిల్లులను తయారు చేసినందుకు ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మే 2022 నుంచి ఆగస్ట్ 2024 మధ్య వేదికా శెట్టి రూ.76 లక్షలు విలువ గల నకిలీ బిల్స్ ను తయారు చేసి, ఆ బిల్స్ పై అలియా భట్ సంతకాలు తీసుకుని వాటిని తన క్లోజ్ ఫ్రెండ్స్ అకౌంట్స్ లోకి ట్రాన్స్ఫర్ చేశారు వేదికా శెట్టి. ఈ రేండేళ్లలో వేదికా శెట్టి అక్షరాలా రూ.76 లక్షలను దుర్వినియోగం చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. అయితే ఈ విషయంపై ఆలియా భట్ టీమ్ ఈ ఏడాది మొదట్లో కేసు నమోదు చేయగా, కేసు ఫిర్యాదైన తర్వాత నుంచి గత కొన్ని నెలలుగా ఆమె పరారీలో ఉన్నారు. మొత్తానికి పోలీసులు 5 నెలల పాటూ వెతికి వేదికా శెట్టిని బెంగుళూరులో అరెస్ట్ చేసి స్థానిక కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో హాజరుపరిచాక అటు పిమ్మట వేదికా శెట్టి పోలీసులు జులై 10 వరకు కస్టడీకి తరలించారు. ప్రస్తుతం ఈ విషయంలో దర్యాప్తు కొనసాగుతంది. వేదికతో పాటూ ఈ కేసులో ఇన్వాల్వ్ అయిన ఇతర వ్యక్తులపై కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే వేదికా శెట్టి చేసిన మోసం బయటికొచ్చాక ఆలియా తల్లి సోనీ రజ్దాన్ పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఆలియా భట్ కెరీర్ విషయానికొస్తే ప్రస్తుతం ఆమె ఆల్ఫా మూవీ షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా డిసెంబర్ 25, 2025న క్రిస్మస్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాలో ఆలియాతో పాటూ శార్వరి వాఘ్ కూడా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇది కాకుండా లవ్ వార్ మూవీలో కూడా ఆలియా నటిస్తున్నారు. వీటితో పాటూ మరికొన్ని సినిమాల కోసం కథలు వింటూ ఆలియా బిజీగా ఉన్నారు.

## మళ్లీ విలన్‌గా మారుతున్న యంగ్ హీరో!




అభిమానుల సపోర్ట్‌తో తమిళ సినిమా మందాడిలో విలన్‌గా పరిచయం అవుతున్నానని, ఇదే తన తొలి తమిళ సినిమా అని వెల్లడించాడు. విభిన్నమైన కథలని ఎంచుకుంటూ వరుస విజయాల్ని తన ఖాతాలో వేసుకుంటున్నాడు యంగ్ హీరో సుహాస్. కథాబలమున్న సినిమాలతో నటుడిగా ప్రశంసలతో పాటు వరుస సక్సెస్‌లని సొంతం చేసుకుంటూ యంగ్ హీరోల రేసులో తనదైన పంథాలో దూసుకుపోతున్నాడు. షార్ట్ ఫిలింస్‌తో కెరీర్ ప్రారంభించి క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హీరో ఫ్రెండ్ పాత్రలతో ఆకట్టుకుంటూ వచ్చిన సుహాస్ %-%కలర్ ఫోటోతో హీరోగా అరంగేట్రం చేయడం తెలిసిందే. కెరీర్ ప్రారంభం నుంచి కథాబలమున్న సినిమాలని ఎంచుకుంటూ హీరోగా తన ప్రత్యేకతని చాటుకుంటున్నాడు. రీసెంట్‌గా కీర్తిసురేష్‌తో కలిసి ఉప్పుకప్పురంబు సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సుహాస్ త్వరలో 'ఓ భామ అయ్యో రామ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రాము గోదాల దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ సినిమా జూలై 11న థియేటర్లలోకి రాబోతోంది. దీనితో పాటు మరో రెండు సినిమాలు కేబుల్ రెడ్డి, ఆనందరావు అడ్వెంచర్స్‌లలో నటిస్తున్నాడు. ఇదిలా ఉంటే సుహాస్ మరో సారి విలన్‌గా కనిపించడానికి రెడీ అయిపోయాడు. గతంలో హిట్2లో సైకో విలన్‌గా నటించి ఆశ్చర్యపరిచిన సుహాస్ మరోసారి విలన్ అవతారం ఎత్తబోతున్నాడు. అది కూడా ఓ కమెడియన్ మూవీ కోసం. వివరాల్లోకి వెళితే.. విడుదలై సినిమాతో హీరోగా మారిన తమిళ కమెడియన్ సూరి హీరోగా మందాడి పేరుతో ఓ తమిళ మూవీ రూపొందుతోంది. ఇందులో సుహాస్ విలన్‌గా కనిపించబోతున్నాడు. ఈ విషయాన్ని ఇటీవల జరిగిన 'ఓ భామ అయ్యో రామ 'ప్రీ రిలీజ్ ఈవెంట్లో సుహాస్ వెల్లడించాడు.అభిమానుల సపోర్ట్‌తో తమిళ సినిమా 'మందాడి'లో విలన్‌గా పరిచయం అవుతున్నానని, ఇదే తన తొలి తమిళ సినిమా అని వెల్లడించాడు. అంతే కాకుండా ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్న హీరోయిన్ మాళవిక తన స్నేహితుల క్రష్ అని తెలపడం విశేషం. ఇటీవల మందాడి ఫస్ట్ లుక్‌ని విడుదల చేయడం దానికి ప్రేక్షకుల నుంచి భారీ స్థాయిలో ఆదరణ లభించడం తెలిసిందే. హిట్ 2లో సైకో విలన్‌గా షాకింగ్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టిన సుహాస్ తమిళ మూవీ మందాడిలోనూ అదే తరహాలో ఆకట్టుకుని శభాష్ అనిపించుకుంటాడేమో వేచి చూడాల్సిందే.

## వర్షాలుంటే అలా..లేకపోతే ఇలా!




పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'హరిహరవీరమల్లు' రిలీజ్ కు రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. జులై 24న గ్రాండ్ గా రిలీజ్ అవుతుంది. ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం పనులు కూడా మొదలయ్యాయి. పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'హరిహరవీరమల్లు' రిలీజ్ కు రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. జులై 24న గ్రాండ్ గా రిలీజ్ అవుతుంది. ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం పనులు కూడా మొదలయ్యాయి. వీరమల్లును వీలైనంతగా జనాలకు ఎక్కించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ ఎక్కడ నిర్వహిస్తారు? అన్నది ఇంత వరకూ క్లారిటీ లేదు తొలిసారి రిలీజ్ తేదీ ప్రకటించిన నేపథ్యంలో తిరుపతిలో నిర్వహించాలని సన్నాహాలు చేసారు. అధికారికంగా ప్రకటన కూడా చేసారు. కానీ వాయిదా పడటంతో మళ్లీ ఆ చర్చ జరగలేదు. తాజాగా మళ్లీ రిలీజ్ తేదీ ప్రకటించిన నేపథ్యంలో ప్రీరిలీజ్ వెన్యూ ఎక్కడ? అన్న చర్చమొదలైంది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత రెండుప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. విజయవాడ లేదా? తిరుపతిలో నిర్వ హించాలనుకుంటున్నారట. ఈ విషయాన్ని చిత్ర నిర్మాత ఏ. ఎం. రత్నం తెలిపారు. విజయవాడ వేదిక అవ్వాలంటే ఆరోజు వర్షాలు పడాలి. అప్పుడే ఇన్ డోర్ వేదికగా విజయవాడ అవుతుందన్నారు. వర్షాలు లేకపోతే మాత్రం తిరుపతిలోనే ప్రీ రిలీజ్ నిర్వహిస్తామన్నారు. దీంతో ప్రీ రిలీజ్ వెన్యూ ఎక్కడ అన్నది నాలుగు రోజుల ముందు అధికారికంగా వెల్లడిస్తామన్నారు. అంటే నాలుగు రోజుల ముందు ఏపీలో వాతావరణాన్ని బట్టి వేదికగా ఎక్కడ అన్నది డిసైడ్ చేస్తారు. ఈవెంట్ కు మాత్రం పవన్ కళ్యాణ్ తప్పక హాజరవుతారు. ఇంత వరకూ పవన్ కళ్యాణ్ ఏ ప్రచార కార్యక్రమానికి హాజరు కాని సంగతి తెలిసిందే. ప్రచారానికి సంబంధించిన వ్యవహారమంతా నిర్మాతలు...హీరోయిన్లు భుజాన వేసుకుని మోస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ కు మాత్రం పీకే తప్పక హాజరవుతారు. పవన్ కెరీర్ లో ఇదే తొలి పాన్ ఇండియా సినిమా అన్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా రిలీజ్ కంటే ముందే పవన్ రాజకీయాల కారణంగా పాన్ ఇండియాలో ఫేమస్ అయిన సంగతి తెలిసిందే.

## బ్యాడాస్ ఫస్ట్ లుక్.. సిద్ధు బాయ్ ఈసారి మరింత క్రేజీగా..




స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బ్యాడాస్ అనే టైటిల్ ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ మాత్రం ఓ రేంజ్‌లో వైరల్ అవుతోంది. టాలీవుడ్‌లో కంటెంట్‌ను బలంగా నమ్మే నిర్మాణ సంస్థల్లో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒకటి. వరుస విజయాలతో దూసుకెళ్తున్న ఈ బ్యానర్ ఇప్పుడు మరో యంగ్ అండ్ ఎనర్జిటిక్ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బ్యాడాస్ అనే టైటిల్ ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ మాత్రం ఓ రేంజ్‌లో వైరల్ అవుతోంది. '**If middle finger was a man** అనే క్యాప్షన్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో సిద్ధు సిగరెట్ వెలిగించుకుంటూ కనిపించారు. చుట్టూ మీడియా కెమెరాలు, అటిట్యూడ్‌తో ఆయన లుక్ అంతా అటెన్షన్‌ను దక్కించుకుంది. టైటిల్ డిజైన్, క్యాప్షన్ ప్రెజెంటేషన్ చూస్తుంటే ఇది సాధారణ కథ కాదనే స్పష్టమవుతోంది. టైటిల్ బోల్డ్ గా ఉండటమే కాకుండా, సినిమా సబ్జెక్ట్ కూడా స్ట్రాంగ్ గా ఉంటుందని సినీ జనాలు అంటున్నారు.ఈ సినిమాకు రవికాంత్ పేరెపు దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన 'కృష్ణ అండ్ హిజ్ లీల'తో సిద్ధు జొన్నలగడ్డ బ్లాక్‌బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే జోడీ మళ్లీ కలవడంతో అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ సినిమాలో పర్సనాలిటీ మీద పంచ్‌లు పడితే.. ఈసారి హై వోల్టేజ్ రేంజ్ లో ఉంటుందనే భావన క్రియేట్ అవుతోంది. ఈ సినిమాకి కథను సిద్ధు, రవికాంత్ ఇద్దరూ కలిసి రాసినట్టు సమాచారం. కథ, కథనాల్లోనే కాదు.. ప్రెజెంటేషన్‌లోనూ వినూత్నంగా ఉండే ప్రయత్నం చేస్తున్నారని టీమ్ చెబుతోంది. బడా నిర్మాణ సంస్థలు సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం 2026లో విడుదల కానుంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ సినిమా భారీ స్థాయిలో తెరకెక్కనుంది. సిద్ధు జొన్నలగడ్డ గతంలో డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ సినిమాలతో మంచి సక్సెస్ అందుకున్నారు. ఆ తరువాత వచ్చిన జాక్ మాత్రం ఆశించిన రిజల్ట్ ఇవ్వలేదు. ఇప్పుడు 'బ్యాడాస్'తో తన మార్క్‌ని మళ్లీ ప్రూవ్ చేసుకోవాలని సిద్ధు చూస్తున్నారు. టిల్లు ఫ్రాంచైజీ తరువాత వస్తున్న మూడో సినిమా కావడం, మాస్ స్టైలిష్ లుక్‌తో రాబోవడం విశేషం. మొత్తంగా, 'బ్యాడాస్' మొదటి లుక్ తోనే బజ్‌ను పెంచేలా చేసింది. పోస్టర్‌లో చూపించిన కాన్సెప్ట్, టైటిల్, డిజైన్ అన్ని గట్స్ ఉన్నవిగా కనిపిస్తున్నాయి. ఇకపై ఒక్కో అప్డేట్‌తో సినిమా ప్రమోషన్ రేంజ్ పెరిగే అవకాశం ఉందనే చెప్పాలి.

## భాగ్య శ్రీ అందుకు వెయిటింగ్..?



కింగ్ దం మాత్రమే కాదు రామ్ సినిమాతో కూడా భాగ్య శ్రీ యూత్ ఆడియన్స్ కి మరింత దగ్గర కానుంది. మిస్టర్ బచ్చన్ తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన భాగ్య శ్రీ బోర్స్ ఆ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా వరుస అవకాశాలు అందుకుంది. విజయ్ కింగ్ దం తో పాటు రామ్ తో ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో నటిస్తున్న భాగ్య శ్రీ ఈ రెండు సినిమాలతో తెలుగులో పాపులారిటీ సంపాధించాలని చూస్తుంది. విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా ఈ నెల చివరన రిలీజ్ అవుతుంది. ఈ సినిమా పై అమ్మడు చాలా హోప్స్ పెట్టుకుంది. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో తెరకెక్కిన కింగ్ డమ్ సినిమాలో భాగ్య శ్రీ రోల్ కూడా ఇంప్రెస్ చేస్తుందని అంటున్నారు. సినిమాలో ఆమె విజయ్ గర్ల్ ఫ్రెండ్ గా కనిపిస్తుంది. ఇప్పటికే సినిమా నుంచి వచ్చిన హృదయం లోపల సాంగ్ సూపర్ హిట్ అయ్యింది. అంతేకాదు విజయ్ తో భాగ్య శ్రీ లిప్ లాక్ కూడా సూపర్ హిట్ అయ్యింది. భాగ్య శ్రీ తెలుగులో చేసిన తొలి సినిమా మిస్టర్ బచ్చన్ నిరాశపరచింది. ఆ సినిమా ఫ్లాపైనా అమ్మడికి అవకాశాలు వెల్లువలా వచ్చాయి. ఐతే టాలీవుడ్ లో తొలి హిట్ కోసం ఎంతో ఆసక్తిగా ఉంది భాగ్య శ్రీ. అది విజయ్ కింగ్ డమ్ తోనే సాధించాలని చూస్తుంది. కింగ్ డమ్ ప్రమోషనల్ కంటెంట్ చూస్తే తప్పకుండా హిట్టు పడేలా ఉంది. ఐతే ఈ సినిమాతో నిజంగానే హిట్టు పడితే భాగ్య శ్రీ రేంజ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంది. కింగ్ దం మాత్రమే కాదు రామ్ సినిమాతో కూడా భాగ్య శ్రీ యూత్ ఆడియన్స్ కి మరింత దగ్గర కానుంది. ఈ రెండు సినిమాలు అనుకున్న రేంజ్ సక్సెస్ పడితే భాగ్యానికి ఇక తిరుగు ఉండదని చెప్పొచ్చు. భాగ్య శ్రీ మాత్రం ఈ సినిమాల మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. సినిమాల్లో యాక్టింగ్ తో పాటు గ్లామర్ విషయంలో కూడా వెనక్కి తగ్గని భాగ్య శ్రీ కింగ్ డమ్, ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాల్లో గ్లామర్ షోతో కూడా అలరిస్తుందని తెలుస్తుంది. హిట్టు పడకపోతేనే అమ్మడు ఈ రేంజ్ ఫాం కొనసాగిస్తుంటే ఇక సూపర్ హిట్ పడితే మాత్రం భాగ్య శ్రీ పంట పడినట్టే అని చెప్పొచ్చు.

## షాలిని కంబ్యాక్ ఎప్పుడు..?



ఇక్కడ డైరెక్టర్స్ తో రెగ్యులర్ టచ్ లో ఉంటుందని టాక్. పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు సినిమాలు చేస్తున్న హంగామా తెలిసిందే. అర్జున్ రెడ్డి సినిమాతో సక్సెస్ కొట్టిన విజయ్ దేవరకొండ మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. ఐతే ఆ సినిమాలో హీరోయిన్ గా నటించిన షాలిని పాండే మాత్రం కెరీర్ లో సక్సెస్ అవ్వలేకపోయింది. షాలిని తెలుగులో కొన్ని సినిమాలు చేసినా ఆమెకు అంతగా క్రేజ్ రాలేదు. కాస్త బొద్దుగా మారడం సమస్య అయ్యిందని గుర్తించిన ఆమె స్లిమ్ గా మారి షాక్ ఇచ్చింది. ఐతే అలా మారినా కూడా అమ్మడికి ఛాన్స్ లు రావట్లేదు. షాలిని కంబ్యాక్ ఎప్పుడు ఇస్తుందా అని ఆమెని ఇష్టపడే ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అటు కోలీవుడ్, బాలీవుడ్ లో అమ్మడు చేసిన ప్రయత్నాలు కూడా వర్క్ అవుట్ కాలేదు. ముఖ్యంగా బాలీవుడ్ లో ఎలాంటి సినిమా అయినా, పాత్ర అయినా చేస్తూ వస్తుంది షాలిని కానీ ఎందుకో ఆమెకు అక్కడ లక్ కలిసి రావట్లేదు. టాలీవుడ్ పై స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తుంది షాలిని.ఇక్కడ డైరెక్టర్స్ తో రెగ్యులర్ టచ్ లో ఉంటుందని టాక్. పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు సినిమాలు చేస్తున్న హంగామా తెలిసిందే. అందుకే షాలిని ఇక్కడ మళ్లీ ఫాం లోకి రావాలని, వరుస ఆఫర్లు అందుకోవాలని ట్రై చేస్తుంది. షాలిని పాండే తిరిగి సినిమా అవకాశాలు అందుకుంటే మాత్రం ఆమె ఫ్యాన్స్ కి పండగ అన్నట్టే. పుష్ప లో శ్రీవల్లి ఛాన్స్ కోసమే షాలిని స్లిమ్ గా మారిందన్న టాక్ సోషల్ మీడియాలో నడుస్తుంది. ఆ వార్తల్లో నిజం ఎంతో తెలియదు కానీ పుష్ప శ్రీవల్లి ఛాన్స్ షాలిని అందుకుని ఉంటే సినిమా వల్ల ఆమెకు డబుల్ క్రేజ్ ఏర్పడేది. కానీ శ్రీవల్లిగా రష్మిక కూడా అదరగొట్టేసిన విషయం తెలిసిందే.సినిమాల్లో ఛాన్స్ లు రావడం అనేది చాలా కష్టం. హిట్ ఫాం లో ఉంటే ఏమో కానీ ఫ్లాపులు పడ్డాక తిరిగి అవకాశాలు దక్కించుకోవడం కష్టమే. సినిమాలు చేస్తూ ఫోటో షూట్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది షాలిని. మళ్లీ విజయ్ దేవరకొండ లాంటి హీరో సినిమాల్లో నటిస్తే కానీ షాలిని తిరిగి ఫాం లోకి వచ్చే అవకాశం ఉండదు. ఐతే విజయ్ షాలిని కాంబో సినిమా వచ్చే ఛాన్స్ ఉందా.. అర్జున్ రెడ్డి కాంబినేషన్ రిపీట్ చేస్తే ఆడియన్స్ చూస్తారా అన్నది తెలియాల్సి ఉంది. షాలిని పాండే మాత్రం ఏమాత్రం ఫోకస్ షిఫ్ట్ అవ్వకుండా టాలీవుడ్ లో ఛాన్స్ ల కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది.

## వీరమల్లు.. కింగ్డమ్ తో థియేటర్లు కళకళలాడుతాయా..?

ఈ రెండు సినిమాల మేకర్స్ మాత్రం వారి సినిమాల ఫలితాల మీద చాలా నమ్మకంగా ఉన్నారు. సినిమాను థియేటర్ లో చూసే ఆడియన్స్ సంఖ్య రోజు రోజుకి తగ్గుతుంది. అందుకే సినిమాను ప్రేక్షకులకు చేరవేసేందుకు మేకర్స్ బీభత్సమైన ప్రమోషనల్ యాక్టివిటీస్ ప్లాన్ చేస్తున్నారు. ఈమధ్య వచ్చిన కుబేర తో కాస్త థియేటర్లు సందడిగా కనిపించాయి. మళ్లీ లాస్ట్ వీక్ సినిమాలేవి మెప్పించలేదు. మళ్లీ థియేటర్లు కళకళలాడాలంటే హిట్టు బొమ్మ పడాలి. ఈ నెల 24న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు వస్తుంది. పవర్ స్టార్ ఫ్యాన్స్ అంతా కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వీరమల్లు సినిమాపై ట్రైలర్ ఇంకాస్త అంచనాలు పెంచింది. క్రిష్ మొదలు పెట్టిన ఈ సినిమాను జ్యోతి కృష్ణ పూర్తి చేశాడు. సినిమా ట్రైలర్ ముందు వరకు పెద్దగా బజ్ లేదు కానీ ట్రైలర్ రిలీజ్ తర్వాత సినిమా పై క్రేజ్ ఏర్పడింది. ఈ సినిమాతో పవర్ స్టార్ ఫ్యాన్స్ హంగామా థియేటర్ల దగ్గర ఒక రేంజ్ లో ఉండబోతుందని చెప్పొచ్చు. ఇక ఈ సినిమా తర్వాత ఈ నెల చివరి రోజున అంటే జూలై 31న విజయ్ దేవరకొండ కింగ్ దం వస్తుంది. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో తెరకెక్కిన కింగ్ డమ్ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కూడా సినిమాపై భారీ హైప్ తెచ్చింది. ఈ సినిమా తప్పకుండా విజయ్ కి హిట్ ఇచ్చేలా ఉంది. సో ఈ సినిమా కూడా థియేటర్ల దగ్గర ఆడియన్స్ సందడి కనిపించేలా ఉంది. ఈ రెండు సినిమాల మేకర్స్ మాత్రం వారి సినిమాల ఫలితాల మీద చాలా నమ్మకంగా ఉన్నారు.

Printed and Published and Owned by Dr. K. HARINATHA REDDY on behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, <
Raj Theater Road, Kurnool 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.com